


www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



శనివారం | 18-1-2025 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 17 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: పంచమి పూర్తి; నక్షత్రం: పుబ్బ మ. 2.51 తదుపరి ఉత్తర; వర్జ్యం: రా. 10.50-12.37; దుర్ముహూర్తం: ఉ. 6.52-8.21; అమృతఘడియలు: ఉ. 7.53-9.37; రాహుకాలం: ఉ. 9.30-10.30; సూర్యోదయం:6.52; సూర్యాస్తమయం: 5.58 | శ్రీకాకుళం


Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



29వ వర్ధంతి
నా పరిపూర్ణ, పరిశుద్ధ హృదయంతో..
నిను కొల్చు భాగ్యం ఇంకెప్పుడూ..
ప్రభూ... ఈ జన్మకూ...
BOMMARILLU
ఆయన వీరాభిమాని
"బొమ్మరిల్లు వారి" సంస్థ అధినేత
వై.వి.ఎస్. చౌదరి


KING OF SANKRANTI
A BOBBY KOLLI FILM
డాకు మహారాజ్
SURYADEVARA NAGA VAMSI SAI SOUJANYA
A THAMAN S MUSICAL


TRAILER OUT NOW
IN CINEMAS FROM
24th JAN
హత్య
DIRECTOR SRIVIDYA BASAWA PRODUCER S PRASHANTH REDDY


MOVIE MAXX
SREENIWAAS MANIDALA
TOVINO THOMAS
IDENTITY
తెలుగులో
2025 లో విడుదలైన తొలి మలయాళ సూపర్ హిట్ చిత్రం 40 కోట్లు వసూలు చేసి తెలుగులో యాక్షన్ థ్రిల్లర్ మూవీగా విడుదలవుతోంది.
AKHIL PAUL – ANAS KHAN
RAJU MALLIATH DR ROY C J
24TH JAN 2025


SRI VENKATESWARA CREATIONS
GLOBAL STAR
RAM CHARAN
SANKRANTI BLOCKBUSTER
SHANKAR'S
GAME CHANGER
PRODUCED BY RAJU - SHIRISH
A THAMAN S MUSICAL
TELUGU - TAMIL - HINDI - KANNADA - MALAYALAM
NOW IN CINEMAS


DIL RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
BLOCKBUSTER PONGALUU
సంక్రాంతికి వస్తున్నాం
AN ANIL RAVIPUDI FILM
PRODUCER SHIRISH

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
శనివారం | 18-1-2025
Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | పార్వతీపురం

తోటపల్లి బ్యారేజీపై జలవిద్యుత్ కేంద్రాలు

● రాష్ట్ర కేబినెట్ నిర్ణయం

పార్వతీపురం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్‌పై రెండు మినీ జలవిద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో రాష్ట్ర మంత్రి వర్గం సమావేశమైంది. తోటపల్లి బ్యారేజీ హెడ్ స్లూయిస్‌కు ఎడమ వైపు ఒక మెగావాట్, కుడివైపు 2.7 మెగావాట్ల సామర్థ్యంతో మినీ హైడల్ స్కీం (జల విద్యుత్ కేంద్రాలు) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి సంబంధించి హైదరాబాద్‌కు చెందిన మే ఎస్‌కాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు నిర్ణయించారు. జల విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో పర్యావరణ అనుకూల గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుంది. ప్రాజెక్ట్ సమీప గ్రామాల్లో విద్యుత్ వోల్టేజ్ పరిస్థితులు మెరుగుపడనున్నాయి. విద్యుత్ కేంద్రాల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయి. వ్యవస్థాపకత అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగనుంది. నీటి రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరనుంది.

మంచు దుప్పట్లో మన్యం


వీరఘట్టంలో దట్టంగా కురుస్తున్న పొగమంచు

● దట్టంగా కురుస్తున్న వైనం ● పంటలకు తీవ్ర నష్టం
● ప్రయాణికులకు తప్పని పాట్లు ● మరో పక్క వణికిస్తోన్న చలి

పాలకొండ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పొగ మంచు దట్టంగా కురుస్తోంది. సాయంత్రం నాలుగు గంటల నుంచి మొదలై మరుసటి రోజు ఉదయం 9 వరకు వదలడం లేదు. గత 15 రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు సైతం కనిపించడం లేదు. వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సి వస్తోంది. మరోపక్క చలి తీవ్రత కూడా అధికంగా ఉంది. కనిష్ఠ ఉష్ణోగ్రతల 18 డిగ్రీల నుంచి 16 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్ని వస్త్రాలు, రగ్గులు, స్వెట్టర్లు ధరించి చలి నుంచి రక్షణ పొందుతున్నారు. పొగమంచుతో చిన్నారులు, వృద్ధులు శ్వాస కోశ వ్యాధులకు గురవుతున్నారు. మంచు కురిసే సమయంలో వారు బయటకు రాకూడదని వైద్యాధికారులు సూచిస్తున్నారు.


పాలకొండ మండలం వెలగవాడలో దెబ్బతిన్న పెసరపంట

పంటలపై తీవ్ర ప్రభావం..

పొగ మంచు జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచేస్తుంది. గత నెలలో కురిసిన అకాల వర్షాలతో మినుము, పెసర, మొక్కజొన్న పంటలు చాలావరకు దెబ్బతిన్నాయి. మిగిలిన పంట ఇప్పుడు పొగమంచు కారణంగా నాశనమవుతోందని రైతులు వాపోతున్నారు. జిల్లాలోని పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు నియోజకవర్గాల్లో సుమారు రెండు లక్షల ఎకరాల్లో మినుము, పెసర సాగవుతున్నాయి. ప్రస్తుతం ఈ పంటలు పిందె, కాయ దశలో ఉన్నాయి. మంచు వల్ల పిందెలు, కాయలపై నల్లని మచ్చలు వస్తున్నాయి. మొక్కలు సైతం పాలిపోతున్నాయి. ఆకులకు రంధ్రాలు ఏర్పడుతున్నాయి. పురుగు మందులు వినియోగించి సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ పంట సగానికి నష్టపోయే ప్రమాదముందని రైతులు చెబుతున్నారు. అదే విధంగా మామిడి, జీడిమామిడి పూత మాడిపోతుందని ఆవేదన చెందుతున్నారు. సీతంపేట, భామిని, వీరఘట్టం, పాలకొండ, జీఎల్‌పురం, కురుపాం, కొమరాడ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, పార్వతీపురం, సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో జీడి, మామిడి పంటలపై ఈ ప్రభావం కనిపిస్తుందని వాణిజ్య రైతులు పేర్కొంటున్నారు.


పాలకొండ ప్రధాన రహదారిపై ఉదయం 9 గంటలకు లైట్ల వెలుతురులో వాహనాల రాకపోకలు

వైద్యులు వచ్చేశారోచ్..

● జిల్లాలో ఆయుర్వేదిక్, హోమియో డిస్పెన్సరీల్లో పోస్టుల భర్తీ
● ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జియ్యమ్మవలస, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆయుర్వేదిక్, హోమియో డిస్పెన్సరీలకు వైద్యుల నియామకం పూర్తయింది. ఈ నెల 11న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వైద్యులు ఎప్పుడొస్తారో..? కథనంపై ప్రభుత్వం స్పందించింది. ఆయూష్ విభాగ కమిషనర్(విజయవాడ) ఆదేశాల మేరకు జిల్లాలో ఆయుర్వేదిక్, హోమియో డిస్పెన్సరీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశారు.

పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

జిల్లాలో 12 ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటిలో జియ్యమ్మవలస, రస్తాకుంటుబాయి, బూర్జ, మక్కువ, దుగ్గేరు, సాలూరు, సీతంపే ట, కవిరిపల్లి, సీతానగరం రెగ్యులర్ డిస్పెన్సరీలు. వీటిలో బూర్జ, సాలూ రు, కవిరిపల్లి డిస్పెన్సరీల్లో మాత్రమే వైద్యులు ఉండేవారు. దుగ్గేరు డిస్పెన్సరీ పూర్తిగా మూతపడింది. డోకుశీల, రావివలస, అన్నవరంలో కాంట్రాక్ట్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలు ఉన్నాయి. అన్నవరం డిస్పెన్సరీకి మాత్రమే వైద్యులు ఉండగా, మిగిలిన చోట్ల లేరు. అలాగే జిల్లాలో 7 హోమియో డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటిలో పార్వతీపురం, గరుగుబిల్లి, తలవరం, బాసూరు డిస్పెన్సరీలు రెగ్యులర్ కాగా, ఇందులో ఒక్క పార్వతీపురంలో మాత్రమే వైద్యురాలు విధులు నిర్వహిస్తున్నారు. వైద్యులు లేక మిగిలిన మూడు డిస్పెన్సరీలు మూతపడ్డాయి. కాంట్రాక్ట్ హోమియో డిస్పెన్సరీలు గళావలి, కుశిమి, మర్రిపాడులో ఉన్నాయి. కుశిమి, మర్రిపాడులో వైద్యులు ఉండగా, గళావిల్లిలో లేరు. గత వైసీపీ ప్రభుత్వం ఆయుర్వేదిక్, హోమియో వైద్యశాలల విషయంలో అస్సలు పట్టించుకునే దాఖలాలు లేవు. ఎంతమంది ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడేవారు. దీనిపై ఈ నెల 11న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై ప్రభుత్వం స్పందించింది. విశాఖపట్నం జోన్-1 పరిధిలోని ఆయుర్వేదిక్, హోమియో డిస్పెన్సరీల్లో వైద్య పోస్టుల ఖాళీలను భర్తీ చేసింది. జిల్లాకు సంబంధించి జియ్య మ్మవలస, రస్తాకుంటుబాయి, మక్కువ, దుగ్గేరు, సీతం పేట, సీతానగరంలోని రెగ్యులర్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలకు వైద్యులను నియ మించారు. అలాగే గరుగుబిల్లి, తలవరం, బాసూరు హోమియో డిస్పెన్స రీలకు కూడా వైద్యులను నియమించారు. ఈ మేరకు విశాఖపట్నం జోన్-1 ఆయూష్ విభాగ ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ డి.ఝాన్సీ లక్ష్మీబాయ్ నుంచి కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు గురువారం లేఖ అందింది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్'

● కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

బెలగాం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): దేశంలోనే ఏపీని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు శనివారం కడప జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది అంకిత భావంతో భాగస్వాములు కావాలని కోరారు.

జగనన్న దెబ్బకు రూ.7.15 కోట్లు మటాష్

● వైసీపీ ప్రభుత్వంలో సర్వే రాళ్ల కోసం రూ.6.47కోట్లు ఖర్చు
● వాటిపై జగన్ బొమ్మలు తొలగిస్తున్న కూటమి సర్కారు
● దీని కోసం రూ.68 వేలు కేటాయింపు
● నిధుల జాప్యంతో నత్తనడకన పనులు



జియ్యమ్మవలస, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం జగనన్న భూహక్కు.. భూరక్ష పథకం పేరుతో సర్వే చేసి రైతుల పొలాల్లో సరిహద్దు రాళ్లను పాతిన విషయం తెలిసిందే. అయితే, సర్వే రాళ్లపై అప్పటి సీఎం జగన్ బొమ్మ ఉండడంపై రైతుల నుంచి తీవ్ర వి మర్శలు వ్యక్తమయ్యాయి. అయినా జగన్ సర్కారు పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దీనిపై ఫిర్యా దులు వెల్లువెత్తాయి. దీంతో రాళ్లపై ఉన్న జగన్ బొమ్మలను చెరిపేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. జిల్లాలో వైసీపీ ప్రభుత్వంలో సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేసి, భూమిలో పాతడానికి రూ.6,47,51,150 ఖర్చు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని తొలగించడానికి రూ.68,11,785 వ్యయం చేస్తోంది. అంటే జగనన్న రాళ్ల దెబ్బకు రూ.7,15,62,935 హుష్ కాకి అయినట్లే.


జియ్యమ్మవలసలో సర్వే రాళ్లపై జగన్ బొమ్మను తొలగిస్తున్న దృశ్యం

ఇదీ జిల్లాలో పరిస్థితి..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 965 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో మొత్తం భూ విస్తీర్ణం 2,340.54 స్క్వేర్ కిలో మీటర్లు (5,78,016.39 ఎకరాలు) ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో 558 గ్రామాల్లో డ్రోన్ల ద్వారా భూ రీసర్వే నిర్వహించారు. దీనికోసం సర్వేయింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పర్యవేక్షణలో 240 మంది మండల, గ్రామ సర్వేయర్లు పని చేశారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దు రాళ్లు తీసుకువచ్చి, గొయ్యి తీసి పాతడానికి ఒక్కొక్క రాయికి రూ.150 చొప్పున ఖర్చు చేశారు. జిల్లాకు మొత్తం 4,54,119 సర్వే రాళ్లు అప్పట్లో తీసుకువచ్చారు. వీటిని వివిధ స్టాక్ పాయింట్ల వద్ద వేశారు. 361 గ్రామాల్లోని పొలాల్లో 4,20,452 సర్వేరాళ్లు పాతినట్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసం రూ.6,30,67,800 ఖర్చు చేశారు. ఇంకా ఈ స్టాక్ పాయింట్ల వద్ద 33,667 సర్వే రాళ్లు ఉన్నాయి. వీటి రవాణాకు రాయికి రూ.50 చొప్పున రూ.16,83,350 ఖర్చు పెట్టారు. మొత్తంగా జిల్లాలో జగనన్న భూసర్వేకు గత ప్రభుత్వంలో రూ.6,47,51,150 వ్యయం చేశారు.

తొలగింపు పూర్తయ్యేనా?

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సర్వే రాళ్లపై జగన్ బొమ్మను అధికారు లు తొలగిస్తున్నారు. ఒకరాయిపై జగన్ చిత్రం తొలగింపునకు రూ.15 చొప్పున చెల్లించేందుకు కాంట్రాక్టర్లతో ఒప్పందం కుదుర్చుకున్నారు. జిల్లాలో మొత్తం 4,54,119 సర్వే రాళ్లు (పార్వతీపురం డివిజన్‌లో 2,75,327, పాలకొండ డివిజన్‌లో 1,78,792) ఉన్నాయి. వీటిపై బొమ్మలు తొలగించడానికి ప్రభుత్వం రూ.68,11,785 వెచ్చిస్తోంది. ఇంతవరకు పార్వతీపురం డివిజన్‌లో 1,31,919, పాలకొండ డివిజన్‌లో 92,898 సర్వే రాళ్లపై బొమ్మలు తొలగించారు. ఇంకా 2,28,302 రాళ్లు మిగిలి ఉన్నాయి. ఈ బొమ్మల తొలగింపు గత నెల 25లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, ఆ ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఈ నెల 31 వరకు గడువు ఇచ్చింది. మరో 14 రోజులు గడువు ఉండడంతో సర్వేరాళ్లపై జగన్ బొమ్మల తొలగింపు పూర్తవుతుందో? లేదో? చూడాలి. కాగా, దీనికి సంబంధించి ప్రభుత్వం రూ.68,11,785 నిధులు విడుదల చేసినా ఇంకా జిల్లాకు చేరలేదు. దీంతో ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టర్లు కొంత డైలామాలో పడ్డారు. పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి. తమకు రావల్సిన డబ్బులు త్వరగా ఇప్పిస్తే త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ప్రభుత్వానికి తెలియజేశాం

నిధులు ఇంకా రాని విషయం వాస్తవమే. ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వానికి తెలియజేశాం. పనులు మాత్రం జనవరి నెలాఖరుకు పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నాం.


-టి.లక్ష్మణరావు, జిల్లా సర్వేయింగ్ ఏడీ, పార్వతీపురం మన్యం జిల్లా

కుట్టు మిషన్లు తిరగట్లే!

● టైలర్లకు పని కరువు
● రెడీమేడ్ వస్త్రాలతో ఉపాధి దూరం
● కుటుంబ పోషణకు తప్పని ఇబ్బందులు
● ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం

జియ్యమ్మవలస, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గతంలో టైలర్ల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లేవి. ప్రతిరోజూ చేతి నిండా పని దొరికేది. ఒక డ్రెస్ కుడితే రూ.400 నుంచి వెయ్యి వరకు సంపాదించుకునే వారు. దీంతో హాయిగా జీవనం సాగిపోయేది. ప్రస్తుతం వారి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రెడీమేడ్ దుస్తులు మార్కెట్లోకి ప్రవేశించడంతో టైలర్లకు పని కరువైంది. దీంతో వారి బతుకులు దయ నీయంగా మారాయి. జిల్లాలో సుమారు 10 వేల టైలర్ల కుటుంబాలు ఉన్నాయి. గతంలో సంక్రాంతి, దసరా వంటి పండుగల సమయాల్లో వీరికి చేతి నిండా పని ఉండేది. కొత్త దుస్తులను కుట్టడంలో తలమునకలయ్యే వారు. రాత్రీపగలూ పనిచేసే వారు. కొందరు దర్జీలు రోజువారి కూలీకి సహాయకుని నియమించుకునేవారు. ప్యాంటు షర్టులు, లాల్చీలు, కుర్తాలు, లంగావాణిలు, జాకెట్లు, చుడీదార్లు, లంగాలు వంటి వివిధ మోడళ్లలో కుట్టేవారు. ఆ వచ్చిన సంపాదనతో హాయిగా కుటుంబంతో జీవనం సాగించేవారు. అయితే, ప్రస్తుతం ప్రజల్లో చాలామంది క్లాత్‌లు తీసి కుట్టించుకోవడం మానేశారు. వాటికి బదులు రెడీమేడ్ దుస్తులు ధరించేందుకు ఇష్టపడుతున్నారు. వారికి తగ్గట్లు మార్కెట్లో వివిధ మోడళ్లలో రెడీమేడ్ డ్రెస్‌లు దొరుకుతున్నాయి. దీంతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల టైలర్లకు పని ఉండడం లేదు. గ్రామాల్లో కొందరు వృద్ధులు మాత్రమే షర్టులు, లాల్చీలు కుట్టేందుకు ఇస్తున్నారు. దీనివల్ల ఆదాయం లేక కుటుంబ పోషణ కష్టంగా ఉందని, పిల్లల చదువులకు ఇబ్బందిపడుతున్నామని టైలర్లు చెబుతున్నారు.


చినమేరంగిలో దుస్తులు కుడుతున్న దర్జీలు

టీడీపీ ప్రభుత్వంలో భరోసా..

గత టీడీపీ ప్రభుత్వంలో దర్జీలకు కొంత భరోసా ఉండేది. ఆసక్తి కలిగిన టైలర్లకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, లేబర్ డిపార్ట్‌మెంట్, ట్రైకార్ సంస్థ, ఐటీడీఏ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సంస్థల ద్వారా ఉచితంగా శిక్షణ అందించేవారు. శిక్షణకు హాజరైన వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇస్తూ ఉచిత భోజనంతోపాటు ప్రతి నెల రూ.వెయ్యి స్టైఫండ్ కూడా ఇచ్చేవారు. దీంతో చాలామంది కుట్టులో శిక్షణ తీసుకొని రెడీమేడ్ డ్రెస్‌ల తయారీ కంపెనీల్లో ఉద్యోగాలు పొందేవారు. మరికొందరు సొంతంగా చిన్నతరహా రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీలు పెట్టి మరికొందరికి జీవనోపాధి కల్పించేవారు. అంతేకాకుం డా వసతి గృహాల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పని కూడా ఆ చుట్టుపక్కల ఉన్న

(మిగతా 4వ పేజీలో..)

సిరులతల్లి పండుగకు సిద్ధం

● శంబర ఉత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు
● రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వం
● రూ.3 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు



2లో

ఆదిలోనే మామి'డీలా'!

● పొగ మంచుతో పూతకు శాపం
● మరోవైపు దాడి చేస్తున్న తెగుళ్లు
● ఆందోళనలో రైతులు



2లో

సిరులతల్లి పండుగకు సిద్ధం


ఆలయం వద్ద అభివృద్ధి పనులు

- శంబర ఉత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు
- రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వం
- రూ.3 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు


శంబర పోలమాంబ అమ్మవారు


చదురు గుడి వద్ద జరుగుతున్న పార్కింగ్ స్థలం పనులు

సాలూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గిరిజనుల ఆరాధ్యదైవం, సిరులతల్లి శంబర పోలమాంబ అమ్మవారి పండుగకు ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.3 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. అధికారులు పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. మక్కువ మండలం శంబర గ్రామంలో వెలసిన పోలమాంబ అమ్మవారి ఉత్సవం ఈనెల 20 నుంచి 25వరకు జరగనుంది. ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు భారీగా తరలి వస్తారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టింది.

అభివృద్ధి పనులకు శ్రీకారం

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ, ఉపాధి హామీ పథకం ద్వారా పోలమాంబ గుడివద్ద క్యూలైన్లలో రూ.50 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. మరో రూ.20 లక్షలతో ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు కాలువలు, సిమెంట్ రోడ్డు నిర్మాణం, ఇంకో రూ.50 లక్షలతో పార్కింగ్ స్థలంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అమ్మవారి రథం ప్రారంభించే వీధి (పణుకువీధి)లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. వనంగుడి వద్ద కూడా రూ.కోటితో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

- వనంగుడి వద్ద రాజగోపురం నిర్మాణం, భక్తులకు విశ్రాంతి షెడ్లు, అమ్మవారి చదురు గుడిని శాలహారంతో సుందరీకరణ, సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం, చదురు గుడిని ఐదు పక్కల విస్తరణ, అన్నదాన మండపం, అమ్మవారి ప్రసాదం, వంటశాల నిర్మాణం, కేశఖండనశాల, వనం గుడి చుట్టూ రక్షణ గోడ, పెద పోలమాంబ గుడి నిర్మాణం, అర్చక క్వార్టర్స్ ,కార్యాలయం నిర్మాణం, క్యూ కాంప్లెక్స్, పొంగల్ షెడ్డు నిర్మాణం తదితర వాటికి శ్రీకారం చుట్టారు. దాతలు కూడా సహకరించాలని దేవదాయశాఖ అధికారులు కోరుతున్నారు.
- 'శంబర గ్రామంతో పాటు అమ్మవారి చదురు గుడి, వనం గుడి వద్ద పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ ఇంత అభివృద్ధి లేదు' అని మావుడి మాజీ సర్పంచు అక్కేన తిరుపతిరావు తెలిపారు.
- అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వీవీ సూర్యనారాయణ తెలిపారు.

పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం



శంబర పోలమాంబ అమ్మవారి అలయానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.మూడు కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇందుకు దాతల సహకారం తీసుకుంటాము.

- గుమ్మిడి సంధ్యారాణి, మంత్రి

ఇంటర్వ్యూ

పశుగణనలో 'మన్యం' టాప్

- రాష్ట్రంలో జిల్లాకు మూడో స్థానం
- జేడీ మన్మథరావు



జియ్యమ్మవలస, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పశు గణనలో రాష్ట్ర స్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లా మూడో స్థానంలో నిలిచినట్లు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శివ్వాల మన్మథరావు తెలిపారు. ప్రస్తుతం 'మన్యం'లో పశుగణన కొనసాగుతోందని చెప్పారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి పశు సంపద వివరాలు నమోదు చేస్తున్నారని 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు.

ప్రశ్న: జిల్లాలో పశు గణన కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమైంది? ఎప్పుడు ముగుస్తుంది?

జవాబు: జిల్లాలో 2024 అక్టోబరు 25న పశు గణన ప్రారంభమైంది. 2025 ఫిబ్రవరి 28తో ముగుస్తుంది.

ప్ర: ఎంతమంది ఎన్యూమరేటర్లను ఈ సర్వేలో వినియోగించారు?

జ: 296 మందిని ఎన్యూమరేటర్లుగా వినియోగించాం.

ప్ర: మొత్తం ఎన్ని గృహాల్లో ఈ సర్వే చేయాలి? ఎంతవరకు పూర్తయింది?

జ: జిల్లాలో 2,32,606 గృహాల్లో సర్వే చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 2,04,052 గృహాల్లో సర్వే పూర్తయింది. ఇంకా 28,554 గృహాల్లో చేయాల్సి ఉంది. పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపడుతున్నాం.

ప్ర: ఎన్ని రకాల గణన చేయాలి?

జ: పశు గణనలో 16 రకాల జాతులపై గణన చేయాలి. సక్రమంగా గణన జరిగితే భవిష్యత్ ప్రణాళిక, విధాన రూపకల్పనకు ఇబ్బందులు ఉండవు.

రైళ్లు, బస్సులు కిటకిట


బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు




రైలులో ఇలా..


రైలు ఎక్కేందుకు..

- కొనసాగుతున్న ప్రయాణికుల రద్దీ

విజయనగరం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు జిల్లాకు వచ్చిన వారు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు, రైళ్లలో రిజర్వేషన్ ఉన్న వారికి ఇబ్బంది లేకపోయినా... రిజర్వేషన్ లేని వారికి మాత్రం ఇక్కట్లు తప్పడం లేదు. బస్సుల్లోనూ.. రైళ్లలోనూ నిలబడి గమ్యస్థానాలకు పయనమవుతున్నారు. రిజర్వేషన్ భోగిల్లో మరుగుదొడ్ల వద్ద కొందరు కూర్చొని... కొందరు నిలుచొని వెళుతున్నారు. శుక్రవారం విజయనగరం మీదుగా వెళ్లే రైళ్లు, విజయనగరం నుంచి విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరం, కాకినాడ, విశాఖపట్టణం, అనకాపల్లి, తుని, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో నిలబడి ప్రయాణం చేశారు. కొన్ని రైళ్లలో జనరల్ భోగీలు ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటున్నాయి.


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల రద్దీ


విజయనగరం రైల్వే స్టేషన్‌లో...

జిల్లాలో మరో 15 మద్యం దుకాణాలు



విజయనగరం క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీతో జిల్లాలో కొత్తగా మరో 15 షాపులు రానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీల్లో భాగంగా ఈ పెంపు అమలు కానుంది. జిల్లాలో ప్రస్తుతం 177 షాపులు ఉన్నాయి. అదనంగా 15 షాపులు రానున్నాయి. యాత, గౌడ, ఈడిగ, శ్రీశయన, సొండి, శెట్టిబలిజ కులస్తులకు జనాభా ప్రాతిపదికన ఈ మద్యం షాపులను కేటాయించనున్నారు. దీనికి సంబంధించి త్వరలో ఉత్తర్వులు జారీ కానున్నాయి.

---

5 నుంచి తోటపల్లి వెంకన్న విగ్రహ పునః ప్రతిష్ఠ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్, ట్రస్టు సభ్యులు

గరుగుబిల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి వేంకటేశ్వర స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించేందుకు ఆలయ కార్యనిర్వహణ అధికారి, అభివృద్ధి సేవా ట్రస్టు నిర్ణయించాయి. ఈ మేరకు శుక్రవారం పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత పోస్టర్లను కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ విడుదల చేశారు. పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురువులు విద్యాశంకర భారతీస్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. 5, 6, 7 తేదీలలో ప్రతిష్ఠ కార్యక్రమాలు, 8న వార్షిక కల్యాణోత్సవం ఉంటుందని వివరించారు. ఇదిలా ఉండగా గిజబ గ్రామానికి చెందిన ప్రసాద్.. కలెక్టర్ చేతులమీదుగా ట్రస్ట్ కోశాధికారి తామడ దుర్గారావుకు లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్టు సభ్యుడు డి.పారినాయుడు, కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి, కో మేనేజింగ్ ట్రస్టీ చుక్క భాస్కరరావు, ట్రస్టీలు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న మాక్‌డ్రిల్


మాక్ డ్రిల్ చేస్తున్న పోలీసులు

పార్వతీపురం టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పోలీసుల మాక్‌డ్రిల్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

ఆదిలోనే మామి'డీలా'!


- పొగ మంచుతో పూతకు శాపం
- మరోవైపు దాడి చేస్తున్న తెగుళ్లు
- ఆందోళనలో రైతులు



రాజాం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మామిడి రైతులకు ఆదిలోనే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో మామిడి పంటకు పెట్టింది పేరు విజయనగరం జిల్లా. కానీ అందుకు తగ్గట్టు ప్రభుత్వాల ప్రోత్సాహం మాత్రం ఉండడం లేదు. మార్కెటింగ్, రవాణా సదుపాయం అంతంత మాత్రమే. ఈ ఏడాది ఆదిలోనే మామిడికి తెగుళ్ల దెబ్బ తగులుతోంది. ప్రస్తుతం మామిడి చెట్లకు పువ్వు వచ్చింది. సరిగ్గా ఇదే సమయంలో పొగ మంచు కాటేస్తోంది. మరోవైపు తెగుళ్లు వెంటాడుతున్నాయి. దీంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇటీవల రాత్రి ఉష్ణోగ్రతల్లో సమతుల్యత లేకపోవడం, విపరీతంగా మంచు కురుస్తుండడంతో మామిడికి ప్రతికూల పరిస్థితులు తలెత్తాయని రైతులు చెబుతున్నారు.

వరి తరువాత అగ్రస్థానం..

జిల్లాలో వరి పంట తరువాత ఎక్కువగా సాగు చేసేది మామిడి. జిల్లా వ్యాప్తంగా 30,834 హెక్టారుల్లో మామిడి చెట్లు విస్తరించి ఉన్నాయి. ఇందులో 28,500 హెక్టార్లలో ఫలసాయం అందిస్తున్నాయి. సాధారణంగా నవంబరు నుంచి జనవరి మధ్యలో మామిడి పూత మొదలవుతుంది. ప్రస్తుతం రసాలు, పనుకులు, సువర్ణరేఖ రకాలకు సంబంధించి పూత వచ్చింది. మరికొన్ని రకాలు పూతకు వచ్చే దశలో ఉన్నాయి. వర్షాల కారణంగా కొంత పూత రాలిపోయింది. దీనికితోడు తేనె మంచు పురుగు సోకి పూత నాశనం అవుతోంది. అంత్రోక్నోజ్ అనే మచ్చ తెగులు కూడా సోకినట్టు రైతులు చెబుతున్నారు. తోటల్లో కలుపు ఎక్కువగా ఉండడంతో చాలా ప్రాంతాల్లో ఈ తెగళ్లు శరవేగంగా వ్యాపిస్తున్నాయి.



ఇదీ పరిస్థితి

జిల్లాలో రాజాం, బొబ్బిలి, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల పరిధిలో విస్తారంగా మామిడి పంట ఉంటుంది. వరితో పాటు మామిడి పంట ఆశాజనకంగా వస్తేనే రైతులకు సాంత్వన. లేకుంటే దిగులే. ఈ ఏడాది అకాల వర్షాలతో వరి దెబ్బ తింది. ఇప్పుడు మామిడి పూత కూడా దెబ్బ తింటుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటకు మార్కెట్, రవాణా సైతం కల్పించడం లేదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నట్టు రైతులు చెబుతున్నారు. రాయలసీమ జిల్లాల నుంచి మామిడి తరలించేందుకు రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. కానీ జిల్లాకు మొండి చేయి చూపారు. జిల్లా నుంచి దాదాపు 80 శాతం పంట కోల్‌కత్తా, ముంబయి, ఢిల్లీ, ఒడిశా, బరంపురం, భువనేశ్వర్‌కు తరలిస్తుంటారు. రకాలను బట్టి టన్ను రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకూ ధర పలుకుతుంది. గత కొద్ది సంవత్సరాలుగా దిగుబడులు తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. గతంలో హెక్టారుకు పది టన్నుల వరకూ దిగుబడులు వచ్చేవి. ఇప్పుడు ఐదు టన్నులు మాత్రమే వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. తెగుళ్ల నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలని.. సస్యరక్షణకు సూచనలు అందించాలని రైతులు కోరుతున్నారు.

గిట్టుబాటు కావడం లేదు

మామిడి సాగు గిట్టుబాటు కావడం లేదు. గతంలో హెక్టారుకు పది టన్నుల దిగుబడి ఉండేది. ప్రస్తుతం ఐదు టన్నులు కూడా రావడం లేదు. పొగ మంచు పడుతోంది. తెగుళ్లు వెంటాడుతున్నాయి. అధికారులు మాత్రం ఎటువంటి సూచనలు ఇవ్వడం లేదు.

- గుడివాడ గోవిందరావు, రైతు, కొత్తవలస, వంగర మండలం

దిగుబడులపై ప్రభావం

ఖరీఫ్‌లో వరి, వేసవిలో మామిడి పండితేనే గిట్టుబాటయ్యేది. ఈ ఏడాది అకాల వర్షాలతో వరికి నష్టం జరిగింది. ఇప్పుడు మామిడి పంటను చూస్తే బాధ కలుగుతోంది. పొగ మంచుతో పూత దెబ్బతింటోంది. తెగుళ్లతో మాడిపోతోంది. ఇది తప్పకుండా దిగుబడులపై ప్రభావం చూపుతుంది.

- పొన్నాడ పురుషోత్తమరావు, రైతు, రాజాం మండలం

అనధికార నిర్మాణాలను ఉపేక్షించం

విజయనగరం రింగురోడ్డు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నగరంలో అనధికార నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య హెచ్చరించారు. 31వ డివిజన్ పద్మావతినగర్ మొదటి లైన్ రోడ్డు నెంబరు-1ఎ ప్రాంతంలో అనధికారికంగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదు మేరకు కమిషనర్ నల్లనయ్య ఆదేశాలతో ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది వెళ్లి అక్కడ నిర్మాణాలు అడ్డుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, టీపీవో అప్పలరాజు, టీపీఎస్ అనిత పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛ్ ఆంధ్రా దివస్

విజయనగరం రింగురోడ్డు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్రా, స్వచ్ఛ్ దివస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజారోగ్య సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 12 నెలలకు 12 అంశాలతో కూడిన కార్యక్రమాలను చేపట్టనున్నామని తెలిపారు. డివిజన్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు సమన్వయంతో స్వచ్ఛత ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించి అందరినీ భాగస్వాములు చేయాలన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కోట వద్ద మానవహారం, ప్రతిజ్ఞ, మాస్ క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టరు కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పనుల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ పూడికతీత అమలుకు ఆదేశం

విజయనగరం రింగురోడ్డు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన కాలువలు, గెడ్డల్లో సంపూర్ణ పూడికతీత కార్యక్రమాలు మార్చి నాటికి పూర్తి చేయాలని సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలోని పదో డివిజన్‌లో పర్యటించారు. బొందిలగూడెం, అశోక్‌నగర్, రింగురోడ్డు, రైతుబజారు, గౌడవీధి సెంటర్ తదితర ప్రాంతాల్లో కలియదిరిగారు. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అశోక్‌నగర్‌లోని పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ సీహెచ్.తిరుమలరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, టీపీఆర్వో సింహాచలం, సిటీ మిషన్ మేనేజరు సన్యాసిరావు, పారిశుధ్య పనుల పర్యవేక్షకుడు సాలెం రాజు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నైట్ సెక్యూరిటీ గార్డుల తొలగింపు

విజయనగరం రూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నగరంలోని మూడులాంతర్లు వద్ద పైడితల్లమ్మ చదురుగుడి వద్ద విధులు నిర్వర్తిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీకి చెందిన ఇద్దరు నైట్ సెక్యూరిటీ గార్డులను తొలగిస్తూ దేవస్థానం ఇన్‌ఛార్జి ఈవో డీవీ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరూ ఆలయం సమీపంలో మద్యం సేవిస్తున్న వీడియో క్లిప్పింగ్ బయటకు రావడంతో వారిని ఈవో విచారించి.. విధుల నుంచి తప్పించారు.

రాజాం రచయితల వేదిక సమావేశం రేపు

రాజాం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రాజాం రచయితల వేదిక ప్రతినెలా నిర్వహించే సమావేశాన్ని ఈనెల 19న ఉదయం 10 గంటలకు స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహిస్తామని నిర్వాహకుడు గార రంగనాథం ఒక ప్రకటనలో తెలిపారు. 120వ సమావేశానికి నేతేటి గణేశ్వరరావు అధ్యక్షత వహిస్తారన్నారు. తారాశశాంకం- కావ్యశోభ అంశం పై ఒమ్మి రమణమూర్తి ప్రసంగం చేస్తారన్నారు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతి

విజయనగరం రూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కోట జంక్షన్‌లోని విగ్రహం వద్ద టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరగనుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఎమ్మెల్యే అదితి గజపతి రాజు పాల్గొనున్నారు. కలెక్టరేట్ జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నగర, మండల నాయకుల ఆధ్వర్యంలో జరగనుంది. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నగర శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. నగరంలోని సంతపేట, కాళ్లనాయుడు మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ సీనియర్ నేత కనకల మురళీమోహన్, సీనియర్ అభిమాని ముచ్చి రామలింగస్వామితో పాటు, స్థానిక టీడీపీ నేతల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రవిశేషాలు, ఫొటోలతో రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నారు. నగరంలోని 13వ డివిజన్ పరిధిలోని కొత్తపేట నీళ్ల ట్యాంకు వద్ద డివిజన్ టీడీపీ నాయకులు, నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో జరగనుంది. గాజులరేగ, బసవతారకం కాలనీ, ఫూల్‌బాగ్ కాలనీ, సుద్దవీధితో పాటు పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించనున్నారు.

గిరిజనులతో కలెక్టర్ మమేకం

- సమస్యలు తెలుసుకుని.. పరిష్కారానికి హామీ
- అధికారుల సమాధానాలపై ఆగ్రహం

శృంగవరపుకోట రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పుణ్యగిరిలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో రేగ పుణ్యగిరి గిరిజనులతో కలెక్టర్ అంబేడ్కర్ మమేకమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అభ్యర్థన మేరకు శుక్రవారం రేగ పుణ్యగిరి గిరిజనులతో ఆయన భేటీ అయ్యారు. నవ్వుతూ వారిని నవ్విస్తూ గిరిజనులతో కలెక్టర్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి లేకపోవడంతో చదువులు, వైద్యానికి దూరమవుతున్నామని గిరిజనులు తెలియజేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. రహదారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఓ గిరిజన మహిళ మట్లాడుతూ.. గడిచిన కొద్దినెలలుగా తమ చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, తాగునీరు కలుషితమైందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపింది. వారి నిర్లక్ష్యం వల్ల తన బిడ్డకు డెంగ్యూ జ్వరం వచ్చిందని, రూ.50 వేలు అప్పు చేసి వైద్యం చేయించానని చెప్పింది. అందుకు కలెక్టర్ స్పందించారు. రెండురోజుల్లో సమస్య పరిష్కరించాలని పంచాయతీ ఈవోను ఆదేశించారు. ఇక్కడ పుణ్యగిరి, రేగ పుణ్యగిరి 144 కుటుంబాలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్.. రేగ పుణ్యగిరిలోని 42 కుటుంబాల్లో ఎంత మందికి పట్టాలు ఇచ్చారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. దాంతో వారు ఇక్కడ ఎంత మందికి ఇళ్లు మంజూరు చేశారని హౌసింగ్ అధికారులను అడిగారు. దాంతో వారు చెప్పిన సమాధానాలకు కలెక్టర్ మండిపడ్డారు. ఇక్కడి గిరిజన కుటుంబాలకు మార్చి మొదటి వారానికి పక్కా గృహాలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టాలకు సంబంధించిన వివరాలు వారం రోజుల్లో తన టేబుల్ పై ఉండాలన్నారు. అలాగే 42 కుటుంబాలలో ఎంతమంది సాగు చేస్తున్నారు.. ఎంత మందికి పట్టాలు ఇచ్చారు.. ఇంకా ఎంతమందికి ఇవ్వాలనే విషయంపై పూర్తిస్థాయిలో సర్వే చేయాలన్నారు. ఈక్రమంలో గిరిజనులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. తమ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించడంపై గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. తమ వద్దకు కలెక్టర్‌ను తీసుకు వచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో కీర్తి, తహశీల్దార్ అరుణ కుమారి, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



రేగ పుణ్యగిరి వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ అంబేడ్కర్

రెండు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయండి

వేపాడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరకవలస శివారు గిరిశిఖర గ్రామం మారిక రహదారి నిర్మాణం రెండు నెలల్లో పూర్తిచేయాలని కలెక్టర్ అంబేడ్కర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మారిక రహదారిని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మారిక గిరిజనులు, గిరిజన నాయకుడు చల్లా జగన్, జనసేన నియోజకవర్గ పార్టీ నేతలు శానాపతి కొండలరావు, సుంకరి అప్పారావు, డేగల ఈశ్వరరావు, జొన్నపల్లి సత్తిబాబులతో మాట్లాడారు. రోడ్డు సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ శ్రీనివాస్, ఆర్డీవో కీర్తి, డీఈఈ శ్రీని వాస్, తహశీల్దార్ రాములమ్మ, ఎంపీడీవో సూర్యనారాయణ డీసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు తదితరులున్నారు.

కలెక్టర్ చర్యలు ప్రశంసనీయం

వేపాడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని రేగ పుణ్యగిరి, వేపాడ మండలంలోని మారిక గ్రామాల గిరిజనుల సమస్యల పరిష్కారంపై కలెక్టర్ అంబేడ్కర్ చర్యలు ప్రసంశనీయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. కరకవలస సమీపంలో సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్య పరిష్కారానికి కలెక్టర్ చూపిన చొరవను ఆమె కొనియాడారు.

గురుదేవ ట్రస్టు సేవలు అభినందనీయం



భవనాన్ని ప్రారంభిస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

లక్కవరపుకోట (కొత్తవలస), జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గురుదేవ చారిటబుల్ ట్రస్టు ద్వారా జగదీశ్‌బాబు చేస్తున్న సేవలు అభినందనీయమని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి కొనియాడారు. శుక్రవారం కొత్తవలస మండలం మంగళపాలెంలోని శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టు నూతనంగా నిర్మించిన కేన్సర్ ఆసుపత్రి అవుట్ పేషెంట్ విభాగం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు కృత్రిమ అవయవాలతో పాటుగా పేదలకు ఉచితంగా సరుకులు, పింఛన్లు అందించడం అభినందనీ యమన్నారు. కేన్సర్ ఆసుపత్రి నిర్మించి సేవలు అందించడం ప్రశంసనీయమ న్నారు. ఇటువంటి సేవకులకు ప్రభుత్వాలు, ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ జగదీశ్‌బాబుతో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి



మాట్లాడుతున్న తహశీల్దార్ సుదర్శనరావు

నెల్లిమర్ల, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25న అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించేందుకు బీఎల్‌వోలు సన్నద్ధం కావాలని తహశీల్దార్ బి.సుదర్శనరావు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌వోలతో ఆయన సమావేశమయ్యారు. ఈనెల 22 నాటికి పోలింగ్ బూత్‌ల వారీగా రిజిస్టర్‌లు అప్‌డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఓటర్లను సత్కరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో ఎన్నికల విభాగం డీటీ జగన్నాథరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, మండల పరిషత్ కార్యాలయం ఏవో సుదర్శనం పాల్గొన్నారు.

కళాను కలిసిన మక్కా

రాజాం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎన్నికైన తూర్పుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబానాయుడు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళావెంకటరావు మాట్లాడుతూ కాపులను బీసీ-ఏలో చేర్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

ఘనంగా నేరెళ్ల పైడితల్లి తీర్థం

వేపాడ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని వీలుపర్తి గ్రామంలో గ్రామదేవత నేరెళ్ల పైడిమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల పరుగు ప్రదర్శనను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. అలాగే సింగరాయి, పాటూరు గ్రామాల్లోనూ తీర్థ మహో త్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

నేడు స్వచ్ఛత దివస్

విజయనగరం,కలెక్టరేట్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) గ్రామాలు, వార్డులు పరిశుభ్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. పరిసరాలను పరిశుభ్రతగా తయారు చేయాలని ఉద్దేశంతో ప్రతినెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛత దినోత్స వంగా చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపునిచ్చారు. దీంతో జిల్లా వ్యాప్తంగా జిల్లాలో అన్ని గ్రామాలు, వార్డుల్లో శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై కలెక్టరు అంబేడ్కర్ మండల అధికారులుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు అందించారు. జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

రీ సర్వే వినతులపై దృష్టిపెట్టండి

విజయనగరం కలెక్టరేట్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రీసర్వే వినతులను పీజీఆర్ఎస్‌లో అప్‌లోడ్ చేయడం, వాటిని పరిష్కరించడం ఏకకాలంలో జరిగాలని కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ఆడిటోరియంలో రెవెన్యూ సదస్సుల్లో అందిన రీ సర్వే వినతులపై తహశీల్దార్లు, సర్వేయర్లతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రీ సర్వే వినతుల పరిష్కారానికి మండలాల వారీగా లక్ష్యాలను ఇవ్వాలని జేసీకి సూచించారు. ప్రతిరోజు సమీక్షించాలని, లక్ష్యాలకు అనుగుణంగా పని చేయని వారికి ఇంక్రిమెంట్లను నిలుపుదల చేయాలన్నారు. ఇప్పటికే పరిష్కరించిన వినతులను డిప్యూటీ కలెక్టర్లు ఆడిట్ చేయాలన్నారు. తప్పుడు సమాధానం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జేసీ సేతుమాధవన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, సర్వేయర్లు ఉన్నారు.

టీచర్ల సమస్యలను పరిష్కరించండి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జోగారావు

విజయనగరం రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోగారావు, ప్రధాన కార్యదర్శి సూరిబాబు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అమర్‌భవన్‌లో ఎస్టీయూ ముఖ్య ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. జీతాలే కాకుండా, ఇతర ఆర్థికపరంగా పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.మురళీ, బి.ఈశ్వరరావు, పి.రాంబాబు, టి.నాగేశ్వరరావు, పి.రమణ పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజానికి పాటుపడుదాం

రేగిడి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కుష్ఠు రహిత సమాజానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని, కుష్ఠు వ్యాధిపై నిర్వహిస్తున్న సర్వే ఖచ్చితంగా ఉండాలని ఎంపీడీవో శ్యామలకుమారి అన్నారు. శుక్రవారం బూరాడ పీహెచ్‌సీలో సర్వే ప్రక్రియపై సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె హాజరై పలు సూచనలు చేశారు. కుష్ఠు వ్యాధి నియంత్రణ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు చలమయ్య, రీనాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించండి

రాజాం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఎం.జోగివలస, రాజయ్యపేట సచివాలయాలను ఆకస్మికంగా ఆయన సందర్శించారు. కొంతమంది సిబ్బంది విధులకు హాజరుకాక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

అ'పూర్వ' కలయిక



దేవుదళ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు

రేగిడి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలో దేవుదళ హైస్కూల్‌లో 2003-04 బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక శుక్రవారం సందడిగా జరిగింది. ఒకరినొకరు ఆత్మీయతను పంచుకుని, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు సహకరిస్తామని ప్రకటించారు. అప్పటి హెచ్‌ఎం కెంబూరు రామినాయుడు, ప్రస్తుత హెచ్‌ఎం రాజ్యలక్ష్మితో పాటు సహచర ఉపాధ్యాయులను సత్కరించారు.

వివాహిత ఆత్మహత్య

క్రైం కార్నర్

సాలూరు/పాచిపెంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పాచిపెంట మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనపై పాచిపెంట ఎస్ఐ వెంకటసురేష్ శుక్రవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాచిపెంటకు చెందిన సుంకరి వెంకట రావుకు అదే గ్రామానికి చెందిన నీలిమ(32)తో సుమారు 14 ఏళ్ల కిందట వివాహం అయ్యింది. వీరికి హరిప్రియ, కీర్తన అనే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అయితే కొన్ని నెలలుగా ఈ భార్యభర్తలు ఇద్దరూ మనస్పర్థల కారణంగా దూరంగా ఉంటున్నారు. ఇటీవల మళ్లీ కలిశా రు. ఈనేపథ్యంలో నీలిమ గురువారం రాత్రి తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని మహిళ మృతి

లక్కవరపుకోట (కొత్తవలస), జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస సంత సమీపంలోని జడ్పీ కల్యాణ మండపం వద్ద శుక్రవారం గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఎలాంటి సమాచారం లేకపోవడంతో పంచాయతీ సిబ్బంది ద్వారా శ్మశానానికి తరలించి అంత్యక్రియలు చేయించారు. మృతురాలు కొంతకాలంగా భిక్షాటన చేసుకుని జీవనం సాగిస్తున్నట్టు పంచాయతీ సిబ్బంది తెలిపారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విజయనగరం క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మెంటాడ మండలం ఉద్దంగిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న టి.నాగరాజును అరెస్టు చేసి అత డి నుంచి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ రామరావు తెలిపారు. తదుపరి చర్యలు నిమిత్తం గజపతినగరంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించామన్నారు. దాడుల్లో హెచ్‌సీ నాగేశ్వరరావు, ఈసీలు నాయుడు, ధనలక్ష్మి పాల్గొన్నారన్నారు. అలాగే.. కొత్తవలస మండలం రామలింగాపురం గ్రామ శివారులో 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెచ్‌సీ రాంబాబు, ఈసీలు నాయుడు, మనోజ్ పాల్గొన్నారని తెలిపారు.

నియామక ప్రక్రియకు 475 మంది హాజరు



సామర్థ్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం క్రైం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ నియామక ప్రక్రియకు 12వ రోజు శుక్రవారం 600 మంది పురుష అభ్యరులకు గానూ 475 మంది మాత్రమే హాజరయ్యారు. వీరిలో 373 మంది అభ్యర్థులు రాత పరీక్షకు అర్హత సాధించారు. వీరికి పీఎంటీ, పీఈటీ పరీక్షలు నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీలు సౌమ్యలత, జి.నాగేశ్వరరావు ప్రక్రియను పర్యవేక్షించారు. నియామక ప్రక్రియలో డీఎస్పీలు వీరకుమార్, యూనివర్స్, రమణమూర్తి, రాఘవులు, శ్రీనివాసరావు, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలతో పాటు పీఈటీలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి హామీ

విజయనగరం క్రైం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ వకుల్ జిందాల్ హామీ ఇచ్చారు. పోలీసు వెల్ఫేర్ డే సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఆయన వినతులు స్వీకరించారు.

ఉద్యోగులకు భరోసా ఏదీ?

- ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జేసీ రాజు



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

బొబ్బిలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు రావాల్సిన బకాయిలకు సంబంధించి రాష్ట్ర కేబినెట్‌లో ఎటువంటి చర్చ జరపక పోవడం పట్ల తమ వర్గాలలో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జేసీ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 8వ వేతనసంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలో 12వ వేతన సవరణ సంఘం నియామకం, మధ్యంతర భృతి వంటి వాటిపై సానుకూలమైన విధివిధానాలను ప్రకటిస్తారని అంతా ఆశించామని తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరువుభత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సంక్రాంతి కానుక అంటూ పది నెలల పీఎఫ్ బకాయిలకు గాను కేవలం రెండు నెలల బకాయిలను చెల్లించారని దీనిపై తామంతా నిరాశకు గురయ్యామన్నారు. తక్షణమే ఈ బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీ పాఠశాలల వ్యవస్థను కొనసాగిస్తూ స్కూల్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉండేలా సంస్కరణలు ఉండాలన్నారు. సీనియర్ నేత బంకురు జోగినాయుడు మాట్లాడుతూ రానున్న శాసనమండలి ఎన్నికల్లో సిటింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మను మళ్లీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు సీహెచ్‌జే ప్రవీణ్‌కుమార్, సీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, కుందా శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ.46 కోట్లతో పల్లె పండుగ పనులు

రామభద్రపురం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద పల్లెపండుగ కార్యక్రమంలో రూ.46 కోట్లతో చేపడుతున్న సిమెంట్ రోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయని డ్వామా పీడీ ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలో 407 పనులు మంజూరు చేశామన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా ఈ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గజపతినగరం క్లస్టర్ పరిధిలో 301 గోకులాలకు సంబంధించి షెడ్లు మంజూరు చేశామని, ఇప్పటి వరకు 109 పనులు పూర్తయ్యాయన్నారు. రామభద్రపురం, బాడంగి, బొబ్బిలి, తెర్లాం, గజపతినగరం, మెంటాడ, గంట్యాడ, బొండపల్లి మండలాల్లో గోకులాల పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఆరేళ్ల లోపు పిల్లల ఆధార్ నమోదుకు జనవరి 22 నుంచి 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, ఏపీవో గొలగాని త్రినాథరావు పాల్గొన్నారు.

పేకాట, కోడి పందేలను నియంత్రించండి

నెల్లిమర్ల, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పేకాట, కోడి పందేలపై మహిళా సంరక్షణ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని అందజేయాలన్నారు. మద్యం బెల్ట్ షాపులు, బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలని ఎస్ఐ గణేష్ సూచించారు.

విశాఖ ఉక్కుకు కూటమి ప్రోత్సాహం

విజయనగరం కలెక్టరేట్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర మణిహారమైన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రోత్సాహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టటడం అభినందనీయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది నిదర్శనమన్నారు. మోదీ, చంద్రబాబు జోడీతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

సాగునీటి సంఘాలకు సవాళ్లు

- నీటి పారుదలపై గత పాలకుల నిర్లక్ష్యం
- పాడైన షట్టర్లు, ఎక్కడికక్కడే కాలువల్లో పూడిక
- కొత్తగా ఎన్నికైన ప్రతినిధులపై గంపెడు ఆశలు

గజపతినగరం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సాగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క కాలువను మరమ్మతు చేపట్టకపోగా, షట్టర్లు పాడై నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. సాగునీటి కల్వర్టులు సైతం రూపు కోల్పోయాయి. కాలువల నిండా నీరు ఉన్నా సాగునీరు ముందుకు ప్రవహించే పరిస్థితి లేదు. దీంతో ఐదేళ్ల రైతులు సాగునీటికి కటకటలాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించింది. దీంతో రైతులు తమ కష్టాలు తీరుతాయన్న ఆశతో ఉన్నారు. సాగునీటి సంఘాలకు ఎదురవుతున్న సమస్యను పరిష్కరించే దిశగా పాలక వర్గాలు పనిచేయాలని రైతులు కోరుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం, బొండపల్లి మండలాలకు సంబంధించి ఎం.ఎన్ చానల్, బి.వి. చానల్, 13 వంతుల కాలువ, ఆండ్ర కాలువల ద్వారా సుమారు 40 వేల ఎకరాల్లో పంటలను సాగు చేస్తున్నారు. ఈనేపథ్యంలో షట్టర్ల ఏర్పాటు, కాలువల్లో పూడికతీత, గట్లు ఆధునికీకరణ, మరమ్మతులు, రక్షణ గోడల నిర్మాణాలు వంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.



దోలపాలెం వద్ద మరమ్మతులకు నోచుకోని 13 వంతుల కాలువ



కాళంరాజపేట వద్ద శిథిలావస్థలో ఎం.ఎన్.చానల్

వినియోగంలోకి వచ్చేనా?

● వృథాగా ప్రభుత్వ నిర్మాణాలు ● పట్టించుకోని పాలకులు

గరుగుబిల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ వైఖరి కారణంగా, బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల కొన్ని భవనాలు వృథాగా మిగిలిపోవాల్సి వస్తోంది. విద్యార్థుల లేని కారణంగా పలు ప్రభుత్వ పాఠశాలలు నిరుపయోగంగా మారిపోయాయి. బిల్లులు చెల్లించని కారణంగా కొన్ని ప్రభుత్వ నిర్మాణాలు దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.



అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనం

మూతపడిన పాఠశాలలు

మరుపెంట పంచాయతీ సాంబన్నవలస గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం నిరుపయోగంగా దర్శనమిస్తోంది. గత ఏడాది ఈ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులే ఉండటంతో విద్యా శాఖాధికా రులు దీనిని మూయించారు. రైతులు తమ సామగ్రిని దాచుకునేందుకు ఈ భవనాన్ని ఉపయోగిస్తున్నారు. అలాగే తులసి రామినాయుడువలసలోని పాఠశాల భవనం కూడా విద్యార్థులు లేక మూతపడింది.



విద్యార్థులు లేక మూతపడిన పాఠశాల

నాలుగేళ్లగా అసంపూర్తిగానే..

మరుపెంట పంచాయతీ సాంబన్నవలసలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గ్రామంలో నిర్మించిన అంగన్‌వాడీల భవనం అసంపూర్తిగా ఉండటంతో పశువుల శాలగా తయారైంది. బిల్లులు మంజూరు కాకపోవడంతో నాలుగేళ్లగా ఇలాగే విడిచిపెట్టారు. ఈ భవనానికి చిన్నపాటి నిర్వహణ పనులు చేపడితే వినియోగంలోకి వస్తుంది.

నిరుపయోగంగా ఎస్‌డబ్ల్యూపీసీలు

● కూటమి ప్రభుత్వంపై ఆశలు



చెల్లారపువలసలో నిరుపయోగంగా చెత్తసంపద కేంద్రం

బొబ్బిలి రూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద సృష్టించి పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో గతంలో టీడీపీ ప్రభుత్వం చెత్త నుంచి సంపద కేంద్రాల (ఎస్‌డబ్ల్యూపీసీ)ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిని విస్మరించింది. దీంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. మండలంలోని 30 పంచాయతీలకుగాను 21 పంచాయతీల్లో సుమారు రూ.5లక్షల చొప్పున ఖర్చుతో చెత్త నుంచి సంపద కేంద్రాలు నిర్మించారు. ఇందులో ఐదు కేంద్రాలు పూర్తి స్థాయిలో నిరుపయోగంగా ఉన్నాయి. మిగిలినవి అరకొరగా నిర్వహిస్తున్నారు. గ్రామల నుంచి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విడదీసి, ఎరువులు తయారు చేసి, రైతులకు విక్రయించి ఆదాయం ఆర్జించేవారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఈ కేంద్రాలపై దృష్టి సారించకపోవడంతో అవి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం వీటిని వినియోగంలోకి తీసుకు వస్తుందని అంతా ఆశిస్తున్నారు. బొబ్బిలి మండలంలోని రంగరాయపురం పంచాయతీ పరిధి చెల్లారపువలస గ్రామ శివారులో నిర్మించిన చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా దర్శనమిస్తోంది.

వినియోగంలోకి తీసుకొస్తాం

ప్రస్తుతం పంచాయతీ నిధులు ఉన్నాయి. త్వరలో చెత్త నుంచి సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి, ఆయా పంచాయతీలకు ఆదాయ వనరులు వచ్చేలా చర్యలు చేపడతాం.

- భాస్కరరావు, ఈవోపీఆర్డీ, బొబ్బిలి

కుట్టు మిషన్లు తిరగట్లే!

(మొదటి పేజీ తరువాయి)

దర్జీలకు అప్పగించి వారికి కొంత ఆదాయం వచ్చేలా చేసేవారు. కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇలాంటి పరిస్థితి లేదు. జగన్ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని, కొందరికి మాత్రమే రూ.10వేలు సాయం అందించి చేతులు దులుపుకొందని దర్జీలు వాపోతు న్నారు. కూటమి ప్రభుత్వమైనా తమకు తగు ప్రోత్సాహం అందించాలని, ఉచితంగా కుట్టు మిషన్లు, బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



మా కుటుంబానికి కుట్టు మిషనే ఆధారం. కానీ, కుట్టడానికి ఎవరూ బట్టలు ఇవ్వడం లేదు. దీంతో ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాం. ప్రభుత్వమే ఆదుకోవాలి.

-బి.గౌరీశ్వరి, మహిళ దర్జీ, బొమ్మిక, జియ్యమ్మవలస మండలం

ప్రోత్సహించాలి



2014-19 మధ్య కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దర్జీల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు అనేక విధాలుగా ప్రోత్సహించింది. ఇప్పుడు అలాగే ప్రోత్సహించి మమ్మల్ని ఆదుకోవాలి.

- బూరి రామకృష్ణారావు, దర్జీ, పెదబుడ్డిడి, జియ్యమ్మవలస మండలం

క్షతగాత్రులకు పరామర్శ



క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

పాలకొండ, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): సీతంపేట మండలం లోని ఆడలి వ్యూ పాయింట్ అందాలను చూసి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైన పాలకొండ మండలం వాటపాగు గ్రామస్థులను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శుక్రవారం పరామర్శించారు. పాలకొండ ఏరియా ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. గాయాలపాలైన వారికి మెరుగైన వైద్యసేవలు అందించా లని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగభూషణరావుకు సూచించా రు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నా యని అన్నారు. ఆడలి వ్యూ పాయింట్‌కు వెళ్లే మార్గంలో మలుపుల వద్ద రక్షణ గోడలు నిర్మిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే జయ కృష్ణతో పాటు కూటమి నాయకులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

పాలకొండ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సీతంపేట ఏజెన్సీలో జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఎస్టీ కమిషన్ చైర్మన్ డీవీజీ శంకర్రావు శుక్రవారం పరామర్శించారు. పాలకొండ ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి గాయాలపాలైన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం పాలవలస రాజశేఖరం ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

17 మందిపై కేసు

సాలూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుమడాంకు చెందిన 17 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఎదుట హాజరు పరిచామని పట్టణ సీఐ అప్పలనాయుడు తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గుమడాం గ్రామంలో సంక్రాంతి పండగ రోజున నాయుడు వీధి, గొల్ల వీధివాసులు రెండు వర్గాలుగా ఏర్పడి ఘర్షణలకు దిగారని చెప్పారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించటంతో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తోపాటు తహసీల్దార్ రమణ ఉన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల జయంతి

బెలగాం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురంలోని హిందీ కళాశాల సమావేశం మందిరంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీగోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షుడు మంచిపల్లి శ్రీరాములు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు కాలంలో మంచి పరిపాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్, కార్యదర్శి మంచిపల్లి శ్రీనివాసరావు, నీలకంఠేశ్వర యాదవ్ పాల్గొన్నారు.

నమూనా పరీక్ష పేపర్లను వినియోగించుకోండి

బెలగాం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది మార్చిలో పబ్లిక్ పరీక్షలు రాసే పదో తరగతి విద్యార్థులు యూటీఎఫ్ ఆధ్వర్యంలో తయారుచేసిన నమూనా పరీక్ష పేపర్లను వినియోగించుకోవాలని డీఈవో ఎన్.తిరుపతినాయుడు కోరారు. శుక్రవారం స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో నమూనా పరీక్ష పేపర్లను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో కృష్ణమూర్తి, రాజకుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి.రమేష్, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆయూష్‌కు వైద్యాధికారి నియామకం

గరుగుబిల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆయూష్ కేంద్రానికి వైద్యాధికారిని నియమించారు. గత కొన్నాళ్లుగా ఆయూష్ కేంద్రానికి వైద్యుడు లేకపోవడంతో వెలువడిన కథనాలపై ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించారు. రాజమహేంద్రవరానికి చెందిన కాసుల వర్మను గరుగుబిల్లి ఆయుష్ కేంద్రానికి వైద్యాధికారిగా కేటాయించారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తానని చెప్పారు. కేంద్రం పరిధిలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

జన్‌మాన్ పనుల వివరాలను అప్‌లోడ్ చేయాలి

● కలెక్టర్ శ్యాంప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

బెలగాం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జన్ మాన్ పనుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. జన్ మాన్ కార్యక్రమంపై శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా అధికారులు జలజీవన్ మిషన్ కింద నీటిని సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వాటిని సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, డేటాలో వచ్చే సాంకేతిక సమస్యలను అధిగమించాలని అన్నారు. మెరుగైన వైద్యం పేదలకు అందాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతికి హాజరు కావాలి

సాలూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. శనివారం సాలూరు పట్టణంలోని డీలక్స్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

కోటలో రక్తదాన శిబిరం

బొబ్బిలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఉదయం బొబ్బిలి కోటలో నిర్వహించనున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని, అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని ఎమ్మెల్యే బేబీనాయన శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

పశు వైద్య శిబిరాలను వినియోగించుకోండి

సీతానగరం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహి స్తామని సీతానగరం పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ సీహెచ్ దీనకుమార్ తెలిపారు. శుక్రవారం సీతానగరం సబ్‌డివిజన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అపరాలతో ఆదాయం

గరుగుబిల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రబీ సమయంలో రైతులు అపరాల పంటలపై దృష్టి సారించాలని ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి.అన్నపూర్ణ సూచించారు. నాగూరులో శుక్రవారం ఆమె పర్యటించి.. రైతులకు అపరాలు సాగుపై అవగాహన కల్పించారు. పెసర, మినుము, కట్టి జనముతో పాటు పలు రకాల పంటలు సాగు చేసుకుంటే ఆదాయం లభిస్తుందన్నారు. మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, రైతులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో వ్యవసాయ పనులకు ప్రాధాన్యం ఇవ్వండి

బొబ్బిలి రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో డీఎల్‌డీవో ఎం.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి ఉపాధి హామీ సాంకేతిక సహాయకులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల చెరువులు, ఫారం పాండ్స్, రింగ్ ట్రెంచెస్, బౌండ్రీ ట్రెంచెస్, అమృత సరోవర్ వంటి వ్యవసాయ సంబంధమైన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేతనదారులతో పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రవికుమార్, జేఈఈ చక్రవర్తి, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది చిన్నంనాయుడు పాల్గొన్నారు.

నేడు మానవహారం

బొబ్బిలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్ర దివస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక గాంధీ బొమ్మ జంక్షన్‌లో మానవహారం ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి శుక్రవారం తెలిపారు. పట్టణంలో గల అన్ని సచివాలయాల కార్యదర్శులు, మున్సిపల్ ఇన్‌డోర్, అవుట్ డోర్ సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి

పార్వతీపురం టౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు కోరారు. శుక్రవారం ఆయన పార్వతీపురం పట్టణంలో పర్యటించారు. ఈ మేరకు ప్రధాన రహదారిలో గల నివాసితులు, వ్యాపారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్లు, షాపుల చుట్టూ పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోతే డయేరియా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, దీనిద్వారా స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శ్రీనివాసరాజు

పుష్పశ్రీవాణిపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం

జియ్యమ్మవలస, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కురుపాం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణిపై సుప్రీంకోర్టులో శుక్రవారం వ్యాజ్యం దాఖలైంది. ఆమె గిరిజన కొండదొర (ఎస్టీ) కాదని నాగూరు(ప్రస్తుత కురుపాం నియోజకవర్గం) మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయ రాజు ఈ సివిల్ అపీల్ వ్యాజ్యం వేసినట్టు ఆయన ఫోన్‌లో ఆంధ్రజ్యోతికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్పశ్రీవాణి 2014లో ఎస్టీ కొండదొర కుల ధ్రువీకరణ పత్రంతో పోటీ చేసి గెలిచారన్నారు. గెలిచిన తర్వాత ఆమె ఎస్టీ కాదని ఎలక్షన్ పిటీషన్ నెంబరు 39/2014 ఎన్నికల వ్యాజ్యాన్ని హైకోర్టులో సవాల్ చేశానని జయరాజు తెలిపారు. అయితే ఐదేళ్ల (ఆమె పదవీ కాలం) పూర్తయిన తర్వాత కేసును కొట్టి వేశారని ఆయన చెప్పారు. తర్వాత 2019లో ఆమె ఎస్టీ కాదని, ఆమె ఎన్నికల నామినేషన్‌ను తిరస్కరించాలని దరఖాస్తు చేసినా ఎన్నికల అధికారి పట్టించుకోలేదని జయరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికైన తర్వాత మళ్లీ ఎలక్షన్ పిటీషన్ నెంబరు 20/2019ను హైకోర్టులో వేశానని చెప్పారు. కానీ విచారణలో జాప్యం జరిగినందున, ఎన్నికలు పూర్తయినందున ఈ పిటీషన్ అవసరం లేదని కొట్టివేశారని ఆయన తెలిపారు. అందుకే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును శుక్రవారం ఆశ్రయించి కోర్టు ముందు (సివిల్ అపీల్ నెంబరు 14728) అభ్యర్థించానని చెప్పారు. ఈ పిటీషన్ వేసిన వారిలో న్యాయవాది రేగు మహేశ్వరరావు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే డా.కేవీవీ సత్యనారాయణరెడ్డి ఉన్నారని ఆయన తెలిపారు.

జీపీడీ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

సీతానగరం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పంచాయతీల్లో 2025-26 ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో పి.త్రివిక్రమ రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధి హామీ, పంచాయతీ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరంలో తాగునీరు, వైద్యం, ఉపాధి హామీ పనులు, పారిశుధ్య పనులు, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడానికి ముందుగా ప్రణాళికలు తయారు చేయాలని కార్యదర్శులను కోరారు. గ్రామాల్లో ప్రాధాన్యతాక్రమంగా పనులు చేపట్టాల్సి ఉందని తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో తాగునీరు సౌకర్యం కల్పించడానికి ఇప్పటికే ప్రణాళికలు తయారు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో భాను, మండల ఇంజనీరింగ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధిక లోడుతో ప్రయాణించవద్దు

● వాహనచోదకులకు పోలీసుల అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శశికుమార్

బెలగాం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అధిక లోడు వాహనాల్లో ప్రయాణాలు వద్దని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శశికుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పార్వతీపురం రవాణా శాఖాధికారులు బెలగాంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి పండగకు సొంత ఊర్లకు వచ్చి తిరుగు ప్రయాణంలో తొందరగా చేరుకోవాలనే ఉద్దేశంతో అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలను, మ్యాక్సీ క్యాబ్‌లు తదితర వాహనాల్లో ప్రయాణించవద్దని ఆయన సూచించారు. ఇద్దరి కంటే ఎక్కువ మందితో ద్విచక్ర వాహనంపై ప్రయాణించ వద్దని తెలిపారు. రహదారి నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

రహదారి భద్రత పాటించండి

సీతంపేట రూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): వాహన చోదకులు రహదారి భద్రత పాటించాలని స్థానిక ఎస్ఐ వై.అమ్మన్నరావు సూచించారు. శుక్రవారం కిట్లాలపాడు జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనచోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఘాట్ రోడ్డులో ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మితిమీరిన వేగం ప్రమాదకరమని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బస్సుల కోసం నిరీక్షణ

పార్వతీపురంటౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పండగ నేపథ్యంలో స్వగ్రామాలకు వచ్చి, తిరుగు ప్రయాణమయ్యే ప్రజలకు బస్సు కష్టాలు తప్పలేదు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులు బస్సుల కోసం గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. ఈ విషయమై పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గను వివరణ కోరగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అదనపు బస్సులను నడుపుతామని చెప్పారు.



బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

న్యూస్ బాక్స్

వర్మీ కంపోస్టు షెడ్డు ప్రారంభం

పాలకొండ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల ఆధునికీకరణలో భాగంగా పాలకొండ మండలం బెజ్జి గ్రామంలో ఏర్పాటుచేసిన సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ వర్మీ కంపోస్ట్ షెడ్డును పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు

గరుగుబిల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలు నిబంధనలు ధిక్కరిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారిణి డి.పద్మావతి హెచ్చరించారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి పత్రికలో మద్యం తాగేశారు.. సీసాలు వదిలేశారు శీర్షికన వెలువడిన కథనానికి ఆమె స్పందించారు. మద్యం దుకాణ ప్రాంతం అసౌకర్యంగా ఉన్నట్టయితే చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు. మద్యాన్ని అధిక ధరలకు అమ్మకం చేసినా, బెల్టు షాపులు నిర్వహించినా సహించేది లేదన్నా రు. అనంతరం సిబ్బందితో కుప్పలుగా ఉన్న ఖాళీ మద్యం సీసాలను తొలగింపజేశారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేయించారు.

ఒడిశా

దుమ్మకొండపై యువకుడి మృతదేహం

రాయగడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారు గ్రామం దుమ్మగుడ కొండపై శుక్రవారం ఉదయం ఓ యువకుడి మృతదేహాన్ని గుర్తించినట్టు రాయగడ ఠాణా అధికారి కేకేబీకే కహర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. దుమ్మగుడ కొండపై ఓ యువకుడి మృతదేహం పడిఉందని గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్నామని చెప్పారు. మృతుడు.. పవిత్రనాయక్ (22) కాశీపూర్ సమితి గొరక్‌పూర్ పంచాయతీ పట్టముండ గ్రామానికి చెందినవాడిగా గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. పవిత్రనాయక్ గురువారం మధ్యాహ్నం నుంచి కనిపించలేదని, శుక్రవారం ఉదయం విగతజీవిగా మారినట్లు పోలీసులు ద్వారా తెలుసుకున్నామని మృతుడి బంధువులు చెప్పారు. తామంతా రాయగడలో చిన్న చిన్న పనులు చేసుకుని ఉంటున్నామన్నారు.

నేడు ముఖ్యమంత్రి రాక

రాయగడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి శనివారం రాయగడ జిల్లా పర్యటనకు రానున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన పత్యేక హెలికాప్టర్‌లో జీసీడీ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగుతారు. అక్కడ నుంచి బిజూపట్నాయక్ ఆడిటోరియంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించనున్న సమత్వయోజన అవసరాల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సర్క్యూట్‌హౌస్‌లో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివపట్నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కేరట్ మనదే!

'కేరో' అనే ఇండో-యూరోపియన్ మూల పదానికి 'కొమ్ము' ఆకారంలో ఉండేదని అర్థం. పసుపుకొమ్ము, శొంఠి కొమ్ము లాగానే 'కేరెట్ కొమ్ము' అని వాడేవారు. చాలామంది ఇది విదేశాల నుంచి మనకు దిగుమతి అయిన దుంప అని భావిస్తారు. వాస్తవానికి ఈ దుంప మన దేశంలో కొన్ని వేల ఏళ్లుగా పండుతోంది. మన ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలు గుంజన దుంపలు, గాజర గడ్డలనే పేర్లతో కేరట్‌నే పేర్కొన్నాయి. 16వ శతాబ్ది నాటి భోజన కుతూహలం, 17వ శతాబ్ది నాటి హంసవింశతి గ్రంథాలలో ఈ దుంప ప్రస్తావన ఉంది.

భోజనకుతూహలం
ఆహారంతో ఆరోగ్యం

మనకు దొరికే గాజర దుంపలు లేత కాషాయ రంగులో ఉంటాయి. ఇవి మిగిలిన రంగుల్లో కూడా మనకు లభ్యమవుతాయి. కేరట్ కాయలను మెరికార్స్ అంటారు. మానవ శరీరంలో నిర్మాణ క్రియలకు సమస్యలు ఏర్పడినప్పుడు వాటిని సరిచేసే గుణం వీటికుంది. ఇక కేరట్‌లోని బీటాకెరోటీన్ అనే పదార్థంవల్ల ఆ దుంపలకు కాషాయ వర్ణం ఏర్పడుతుంది. సాధారణంగా మొక్కల్లోని కణాలను అల్ట్రావయొలెట్ కిరణాల నుంచి ఈ బీటాకెరోటిన్ కాపాడుతూ ఉంటుంది. అందువల్లే కేరట్‌ను తింటే బీటాకెరోటిన్ శరీరానికి అందుతుంది. చర్మం నిగనిగలాడుతుంది. అంతే కాకుండా కంటి చూపు మెరుగుపరచటానికి కూడా కేరట్ ఉపకరిస్తుంది. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైనికులకు కంటి చూపు మెరుగుపరచటం కోసం కేరట్‌ను ఆహారంగా పెట్టేవారట!



కేరట్, ముల్లంగి, కీర... ఈ మూడు దుంపలను సమాన పరిణామాల్లో తీసుకొని జ్యూస్ చేసుకొని రోజూ ఉదయం తాగితే శరీరంలోని అనేక రకాల రోగాలు తగ్గుతాయి. దీనిలో కొద్దిగా పెరుగు కలిపినా మంచిదే.

'భోజన కుతూహలం' గ్రంథం ప్రకారం కేరట్ వల్ల కలిగే ప్రయోజనాలివి...

- కేరట్‌లు కఫ దోషాలను పోగొడతాయి. కడుపు ఉబ్బరాన్ని, ఆమ్లాలను తగ్గిస్తాయి.
- నులిపురుగులను అరికడతాయి. కడుపునొప్పి వంటి సమస్యలకు ఔషధంగా పని చేస్తాయి.
- శరీరంలో వేడి తగ్గుతుంది. చలవ చేస్తుంది. దప్పిక కూడా తగ్గుతుంది.
- స్త్రీలలో రక్తస్రావాన్ని అరికట్టడానికి ఇవి ఉపకరిస్తాయి
- అమీబియాసిస్ వ్యాధి ఉన్నవారికి కేరట్‌వల్ల ఎన్నో ప్రయోజనాలుంటాయి.

● గంగరాజు అరుణాదేవి

ఆవకాయ, మాగాయి, నిమ్మకాయ...
ఇలా రకరకాల నిల్వ పచ్చళ్లు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని...
అందువల్ల ఎక్కువగా తినవద్దని... తాజా కూరగాయలతో
తయారుచేసిన పచ్చళ్లనే తినమని
డాక్టర్లు సూచిస్తూ ఉంటారు.
అలాంటి కొన్ని పచ్చళ్ల తయారీ...
మీ కోసం.



వంటిల్లు

తాజా తాజా చట్నీలు

మిక్స్‌డ్ వెజిటబుల్ చట్నీ

కావాల్సిన పదార్థాలు:

ఉల్లిపాయ ముక్కలు- పావు కప్పు, తరిగిన పచ్చిమిర్చి- రెండు చెంచాలు, తరిగిన అల్లం- అర చెంచా, వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, పసుపు- అర చెంచా, టమోటా ముక్కలు- ఒక కప్పు, కేరట్- అర కప్పు, బీన్స్- పావు కప్పు, కాలీఫ్లవర్- అర కప్పు, తరిగిన కొత్తిమీర- రెండు చెంచాలు, చింతపండు రసం- రెండు చెంచాలు, పంచదార- ఒక చెంచా, ఉప్పు- తగినంత, నూనె- పావు కప్పు, ఆవాలు- ఒక చెంచా, మినపప్పు- ఒక చెంచా, జీలకర్ర- ఒక స్పూను, ఎండు మిరపకాయలు- రెండు, ఇంగువ- తగినంత

తయారీ విధానం:



- కేరట్, బీన్స్, కాలీఫ్లవర్ ముక్కలను కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చే దాకా ఉడికించాలి. ఆ తర్వాత బయటకు తీసి చల్లార్చాలి.
- ఒక మూకుడులో నూనె తీసుకొని అందులో తరిగిన ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి దోరగా వేయించాలి. చివరగా పసుపు వేయాలి.
- ఆ మిశ్రమంలోనే టమోటాలు వేసి ఉడకనివ్వాలి. తరువాత ఉడికించిన కూర ముక్కలు వేయాలి. పంచదార కలపాలి.
- కూర ముక్కల్లోని నీళ్లు ఆవిరి అయ్యేదాకా మగ్గనివ్వాలి. ఈ మిశ్రమాన్ని కిందకు దింపి చల్లారనివ్వాలి.
- ఒక మిక్సీలో ఈ మిశ్రమాన్ని, కొత్తిమీర, చింతపండు రసం, ఉప్పు వేసి ముద్దగా చేయాలి. దీనిని ఒక గిన్నెలో పెట్టుకోవాలి.
- వేరే మూకుడులో కొద్దిగా నూనె వేసి ఆవాలు, మినపప్పు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, ఇంగువ వేసి వేయించాలి. దీనిని గిన్నెలోని పచ్చడిలో కలపాలి.

జాగ్రత్తలు:

- పంచదార వేయటంవల్ల పచ్చడిలో ఉన్న ఆమ్ల లక్షణాలు తొలగిపోతాయి. తినటానికి కమ్మగా ఉంటుంది.
- ఈ పచ్చడిలో టమోటా ముక్కలు ఎక్కువ వేయకూడదు.

ముల్లంగి ఆకుల చట్నీ



కావాల్సిన పదార్థాలు:

తరిగిన కొత్తిమీర- అర కప్పు, ముల్లంగి ఆకులు- అర కప్పు, ముల్లంగి ముక్కలు- పావు కప్పు, వెల్లుల్లి రెబ్బలు- ఆరు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చెంచాలు, తరిగిన అల్లం ముక్కలు- అర చెంచా, నూనె- రెండు చెంచాలు, నిమ్మకాయ రసం- నాలుగు చెంచాలు, ఉప్పు- తగినంత

తయారీ విధానం:

- మూకుడులో నూనె వేసి కొత్తిమీర, ముల్లంగి ఆకులు, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి దోరగా వేయించాలి.
- ఈ మిశ్రమం చల్లారిన తర్వాత మిక్సీలో వేసి ముద్దగా చేయాలి.
- ఆ మిశ్రమంలోనే ముల్లంగి ముక్కలు, ఉప్పు వేసి బాగా ముద్దగా చేయాలి. అందులో నిమ్మకాయ రసం కలపాలి.

జాగ్రత్తలు:

- కొన్నిసార్లు ముల్లంగి చేదుగా ఉంటుంది. అలాంటి ముల్లంగిని వాడకూడదు. లేత ముల్లంగి ఆకులతో మంచి రుచి వస్తుంది.
- నిమ్మ రసం కూడా తగినంత చేర్చుకోవాలి. నిమ్మ రసం ఎక్కువ అయినా రుచి బాగుండదు.

చేమ ఆకుల చట్నీ

కావాల్సిన పదార్థాలు:



సన్నగా తరిగిన చేమ ఆకులు- రెండు కప్పులు, పచ్చిమిర్చి ముక్కలు- మూడు స్పూన్లు, చింతపండు రసం- రెండు చెంచాలు, బెల్లం పొడి- రుచికి తగినంత, కొబ్బరి తురుము- నాలుగు చెంచాలు, వేయించిన నువ్వులు- రెండు చెంచాలు, నూనె- పావు కప్పు, తరిగిన కొత్తిమీర- రెండు స్పూన్లు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని

తయారీ విధానం:

- ఒక మూకుడులో నూనెను వేడి చేయాలి. దీనిలో చేమ ఆకులు, పచ్చిమిర్చి ముక్కలు వేయించాలి.
- ఈ మిశ్రమంలో చింతపండు రసం, బెల్లం పొడి, కొద్దిగా నీళ్లు పోసి బాగా ఉడకబెట్టాలి. కిందకు దింపి చల్లార్చాలి.
- మరో మూకుడులో కొబ్బరి తురుము, నువ్వులు దోరగా వేయించాలి. ఇవి చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి.
- ఈ పొడిలో చేమ ఆకుల మిశ్రమం, ఉప్పు వేసి ముద్దగా చేసుకోవాలి. తరిగిన కొత్తిమీర కలపాలి.

జాగ్రత్తలు:

- లేత చేమ ఆకులు రుచిగా ఉంటాయి. అయితే ఇవి ఉడకటానికి మామూలు ఆకు కూరల కన్నా ఎక్కువ సమయం పడుతుంది.
- బెల్లం బదులు పంచదార కూడా వేసుకోవచ్చు

దుస్తులపై మరకలా... వదిలించండిలా...


ఒక్కోసారి బట్టలపై అనుకోనివిధంగా మరకలు పడుతుంటాయి. సబ్బుతో ఉతికినా, వాషింగ్ మెషిన్‌లో వేసినా అవి పోవు. కొన్ని చిట్కాలు పాటించి మొండి మరకలను సైతం సులువుగా పోగొట్టుకోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం!

- బట్టలపై సిరా మరకలు పడితే వాటి మీద కొద్దిగా శానిటైజర్ లేదా పెర్ఫ్యూమ్ చల్లి దూదితో రుద్దాలి. ఒక చెంచా బేకింగ్ సోడాని నీళ్లతో తడిపి ముద్దలా చేసి ఈ మిశ్రమంతో రుద్దినా సిరా మరకలు వెంటనే పోతాయి. మరక మీద కొద్దిగా డెటాల్ వేసి అయిదు నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత టూత్ బ్రష్‌తో రుద్దితే మరక పోతుంది.
- బట్టల మీద టీ లేదా కాఫీ ఒలికి మరకలు పడుతుంటాయి. అలాంటపుడు ఒక గిన్నెలో ఒక చెంచా నిమ్మరసం, ఒక చెంచా వైట్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో మరకమీద రుద్దితే ఫలితం ఉంటుంది. మరక మీద టూత్ పేస్ట్ రాసి పది నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత వేడి నీళ్లతో కడిగి సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి.
- పార్కులో కూర్చున్నపుడు లేదా తోటపనిచేసినపుడు బట్టల మీద మరకలు ఏర్పడుతుంటాయి. అర బకెట్ నీళ్లలో అయిదు చెంచాల వెనిగర్ వేసి బాగా కలపండి. ఈ నీళ్లలో బట్టలను గంటసేపు నానబెట్టి తరవాత సబ్బుతో ఉతికితే మరకలన్నీ పోతాయి. టమాటా, తుప్పు, జ్యూస్, రక్తం మరకలను కూడా ఈవిధంగానే పోగొట్టవచ్చు.
- చాక్లెట్ మరకలైనపుడు ఆ బట్టలను.... బట్టల సోడా కలిపిన నీళ్లలో అరగంటసేపు నానబెట్టి సబ్బుతో ఉతికితే చాలు.
- బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసినపుడు కొన్నిటి రంగులు మిగతా వాటికి అంటుకుంటుంటాయి. సబ్బుతో రుద్దినా ఆ మరకలు పోవు. వాటి మీద 90 శాతం ఆల్కహాల్ ఉన్న ద్రావణాన్ని చల్లి దూదితో రుద్దితే రంగుల మరకలు పోతాయి.
- రక్తం మరకలు పడినపుడు వాటి మీద హైడ్రోజన్ పెరాక్సైడ్ ద్రావణం చల్లి అరగంటసేపు ఉంచాలి. తరవాత సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి.
- నూనె మరకలు పడినపుడు వాటి మీద డిష్ వాషింగ్ లిక్విడ్ లేదా బేకింగ్ సోడా చల్లి అరగంట తరవాత టూత్‌బ్రష్‌తో రుద్దితే చాలు.
- బకెట్ వేడి నీళ్లలో కొద్దిగా సర్ఫ్, కొద్దిగా బట్టల సోడా వేసి బాగా కలిపి అందులో బట్టలను నానబెట్టాలి. అరగంట తరవాత వాటిని సబ్బుతో ఉతికి ఎండలో ఆరవేస్తే తేలికపాటి మరకలన్నీ పోతాయి.



చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

నేడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి



పురాణ పరిజ్ఞానంలోనూ అన్నగారు మిన్న!

'ధన, రుణ సమ్మిళితం శక్తి-తత్ఫలితం సృష్టి' అన్నది అనాదిగా జగమెరిగిన సత్యం! పాజిటివ్, నెగిటివ్ అన్నవి లేకుంటే పవర్ లేదన్న విషయం సైన్స్ కూడా ధ్రువీకరిస్తోంది. దీనిని అనుసరించే కళలు కాంతులీనాయని ప్రతీతి. రచనలోనూ ఈ విషయాన్నే స్మరిస్తూ ఓ కథలోని ప్రధాన పాత్రల్లోని తప్పొప్పులను విశదీకరిస్తూ సాగారు. వేద వ్యాస భగవానుడు కూడా అదే తీరున పంచమ వేదం మహాభారతాన్ని రచించారు. యూదు, క్రైస్తవ, ఇస్లామ్ మతస్థులు పవిత్రంగా భావించే మోజెస్ రచనలు సైతం ఇదే పంథాను అనుసరించాయని చెప్పవచ్చు. ఇవన్నీ తెలుగు చిత్రసీమలో పౌరాణికాలతో కళాఖండాలు తెరకెక్కించిన వారికి తెలియనివి కావు. అలాగే ప్రపంచంలోనే అత్యధిక పౌరాణిక చిత్రాల్లో నటించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావుకు కూడా ఆ పురాణపరిజ్ఞానం ఉందనే విషయాన్ని ఆయన తెరకెక్కించిన పురాణగాథలు చెప్పకనే చెబుతాయి.

● ఈ మధ్య ఎన్టీఆర్ పుట్టిన గడ్డపైనే నిల్చుని అనంతమైన అవివేకం ప్రదర్శిస్తూ కర్ణుని పాత్రను గొప్పగా చిత్రీకరించడం తప్పు అని ఇంకా ఏవేవో చెప్పారు. 'దానవీరశూర కర్ణ'లో కర్ణుడిని గొప్పగా చూపించడం వల్లే తరువాతి తరాల వారు కర్ణ పాత్రను ఎంతో ఉదాత్తంగా భావిస్తున్నారని వారి భావన! నిజానికి ఎన్టీఆర్ కంటే ముందు కూడా ఎంతోమంది కర్ణుని గొప్పతనం గురించి పౌరాణిక చిత్రాల్లో ప్రస్తావించినవారున్నారు. ఘోష యాత్ర సమయంలోనూ, గోగ్రహణ సమయాన కర్ణుడు పరాజితుడైన మాట వాస్తవమే! అయితే అదే కర్ణుడిపై దుర్యోధనునికి ఎందుకంత నమ్మకం అంటే అస్త్రశస్త్ర రచనలోనూ, గదాయుద్ధంలోనూ ప్రావీణ్యం ఉన్న జరాసంధుని సైతం కర్ణుడు నిలువరించి ఉంటాడు. అందువల్ల దుర్యోధనునికి కర్ణుడంటే అంతటి విశ్వాసం! ఇక తన ప్రాణరక్షితాలైన సహజ కవచకుండలాలను ఇంద్రునికి దానమిచ్చిన సమయంలోనే బలి, శిబి, దధీచి వంటి పుణ్యాత్ముల సరసన చేరాడు కర్ణుడు. ఇవన్నీ కాదు సాక్షాత్తు వేదవ్యాసుడే కర్ణుని గొప్పతనాన్ని వివరిస్తూ 'మహాతేజస్వి, అభిమానవంతుడు, ధార్మికోత్తముడు..' అంటూ (మహాభారతం-ఉద్యోగపర్వం 144-31)లో వర్ణించాడు. ఇలాంటి అంశాలన్నీ నటరత్న ఎన్టీఆర్‌కు తెలియనివి కావు. ప్రధాన పాత్రలోని మంచిచెడ్డలలో మంచినే ఎక్కువగా ప్రదర్శించాలన్న సంప్రదాయాన్ని అనుసరించారు ఎన్టీఆర్. ఆయనే కాదు తరవాత వెలసిన పురాణాల లక్ష్యం కూడా అదే! ఆ అష్టాదశ పురాణాలను సైతం 'మహాభారత' కర్త వేదవ్యాసులవారే అందించారు.

● అదే తీరున రామాయణ, భారత, భాగవతాలను అందులోని పాత్రలను ఆశ్రయించుకొని తరువాతి రోజుల్లో పలు రచనలు వచ్చాయి. ఇక తెలుగులో కవిత్రయం మూలభారతంలోని కొన్ని అంశాలను వదిలివేసిన సందర్భాలూ ఉన్నాయి. ఈ తీరున ఎవరికి వారు తమ స్వేచ్ఛాసృష్టితో ఆ పురాణ పాత్రలకు తమదైన రీతిలో హంగులు అద్దారు. అలా వెలసిన కథనే మనమంతా మహా కళా ఖండమని కీర్తిస్తున్న 'మాయాబజార్'(1957) చిత్ర రాజం!

● తొలి నుంచీ మన పురాణాల లక్ష్యం సామాన్యులలో సత్‌ప్రవర్తన కలుగజేయడమే! ఎన్టీఆర్ సైతం దానిని అనుసరించారు. తాను తొలిసారి స్వీయ దర్శకత్వంలో నటిస్తూ తెరకెక్కించిన 'సీతారామకళ్యాణం'లో రావణ పాత్రను అదే తీరున చిత్రీకరించారు. పరమశివభక్తుడైన రావణుడు స్త్రీ వ్యామోహంతో పతనమయ్యాడని చాటారు. ఎన్నో సున్నితాంశాలను సైతం నిశితంగా చాటిన ఎన్టీఆర్ పురాణ పరిజ్ఞానాన్ని శంకించడం అనంతమైన అజ్ఞానమే అవుతుంది. 'లవకుశ' చిత్రం ఘనవిజయం తరువాత ఆ సినిమా వెలుగు చూడటానికి కారకులైన సుందర్‌లాల్ నహతా ఎన్టీఆర్‌ను ఓ కోరిక కోరారు. హిందీలో తాను తీసే సినిమాలో శ్రీకృష్ణ పాత్ర ధరిస్తే కోటి రూపాయలు పారితోషికంగా సమర్పించుకుంటానని అన్నారు నహతా. అయినా ఎన్టీఆర్ తన పౌరాణిక పాత్రలు తెలుగు వారికే సొంతం కావాలని ఆశించి, నహతా ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. తన తెలుగు జాతి అంటే ఎన్టీఆర్‌కు అంతటి అభిమానం! అలాగే తెలుగుదేశం పార్టీతో రాజకీయ ప్రవేశం చేసి సృష్టించిన చరిత్ర తెలిసిందే. ప్రజల మదిలో ఆయన నేటికీ కొలువై ఉండడానికి ఆయన పోషించిన పౌరాణిక పాత్రలు, వాటిలో చూపించిన వైవిధ్యం కారణమని చెప్పక తప్పదు. భారతీయులు పవిత్రంగా భావించే దేవతామూర్తుల పాత్రల్లో ఎన్టీఆర్ నటించలేదు, జీవించారు. అందువల్లే ఈ నాటికీ ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ జీవించే ఉన్నారు. అంతటి మహానటుణ్ణి, మహానాయకుణ్ణి కొందరు స్వార్థపరులు రాజకీయం కోసం వేలెత్తి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాదిన ఓ మహా స్వాప్నికుడిని హిందువు కాదంటూ ఛిద్రం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అదే తీరున ఎన్టీఆర్ పేరును కూడా తమ పాలిటిక్స్‌కు ఉపయోగించుకోవాలనుకుంటే ఇక్కడ అటువంటివారి పప్పులు ఉడకవు. ఎందుకంటే తెలుగు నేలతో మమేకమైన - తెలుగు జనతతో పెనవేసుకున్న ఎన్టీఆర్ అను బంధం అంతటి గాఢమైనది.

- కొమ్మినేని వెంకటేశ్వర రావు

నా రికార్డ్స్ అన్నీ అన్‌స్టాపబుల్

-నందమూరి బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి సందర్భంగా విడుదలై ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో విజయోత్సవ సభను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ 'వరుసగా ఇది నాకు నాలుగో విజయం. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు దర్శకుడు బాబీ. అలాగే మా నిర్మాత వంశీ గారు నా అభిమాని. ఈ సినిమాలో కొత్త బాలకృష్ణను ఆవిష్కరించాలని ఆయన కల కన్నారు. అన్ని క్రాఫ్ట్ మీద మంచి గ్రిప్ ఉన్న వంశీ.. నా అభిమాని కావడం నాకు చాలా గర్వంగా ఉంది. మన సినిమాలను చూసి ప్రశంసించే స్థాయికి తెలుగు చలన చిత్రసీమ ఎదిగింది. నా వరకు చూసుకుంటే, నా రికార్డ్స్ అన్నీ అన్ స్టాపబుల్, నా కలెక్షన్స్ అన్నీ అన్ స్టాపబుల్, నా అవార్డ్స్ అన్నీ అన్ స్టాపబుల్, నా రివార్డ్స్ అన్నీ అన్ స్టాపబుల్' అన్నారు. ఈ నెల 22న అనంతపురంలో విజయోత్సవ పండుగ నిర్వహిస్తామని బాలకృష్ణ చెప్పారు. దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ,' బాలకృష్ణ ఫిల్మోగ్రఫీలో ఒక మాస్టర్ పీస్ సినిమా ఇవ్వడానికి కారణమైన మా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. బాలకృష్ణ గారు కథను అర్థం చేసుకొని, దర్శకుడు ఏది అడిగితే అది చేస్తారు' అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, బాలకృష్ణ గారిని కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో ఈ సినిమా చేశాము. అభిమానులు, ప్రేక్షకుల నుంచి మేము ఊహించిన దానికంటే పది రెట్లు ఎక్కువ స్పందన లభించింది. జనవరి 12న ఈ సినిమా విడుదలైతే, సంక్రాంతి పండుగ రోజుకే మా డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ జోన్‌కి వెళ్లిపోయారు. అది మాకు పెద్ద సక్సెస్.' అన్నారు.

మహేశ్ ట్వీట్ చేయడం ఆనందంగా ఉంది

- వెంకటేశ్



'కష్టపడి పనిచేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువు చేసింది. ఇది మా విజయం కాదు, తెలుగు ప్రేక్షకులది. ఈ సినిమాను ఇంతటి సూపర్ డూపర్ హిట్ చేసిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా' అని అన్నారు హీరో వెంకటేశ్. 'సంక్రాంతికి వస్తున్నాం' ఇటీవలె విడుదలై ప్రేక్షకాదరణతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతర సెలబ్రేషన్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ మాట్లాడుతూ 'చిత్ర పరిశ్రమలోని అనేక మంది ఫోన్ చేసి అభినందిస్తున్నారు. సినిమా చాలా నచ్చిందంటూ చిన్నోడు మహేశ్‌బాబు ట్వీట్ చేయడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'ఈ రోజు నాకు ఎనిమిది సక్సెస్‌లు అంటున్నారు. ప్రేక్షకుల సపోర్ట్ లేకుంటే నాకు ఏ విజయమూ దక్కేది కాదు. ఒక దర్శకుడిగా ప్రేక్షకులకు ఎంతగా రుణపడి ఉండాలో అర్థం కావడం లేదు' అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ 'ఈ సినిమా మేము ఊహించని మహా అద్భుతం. అనిల్, వెంకటేశ్ కాంబినేషన్‌లో సినిమా అంటే పాజిటివ్ వైబ్రేషన్. ఇది మాకు బ్లాక్ బస్టర్ పొంగల్. ఈ సంక్రాంతిని మర్చిపోలేం' అని అన్నారు. మరో నిర్మాత శిరీష్ మాట్లాడుతూ 'ఎన్టీఆర్ ఆర్ట్స్ హరికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ చిత్రం మా సమస్యలన్నింటినీ తీరుస్తుందని షూటింగ్‌లో చెప్పేవారు. ఆయన మాట నిజమైంది' అని అన్నారు.

పెద్దోడిని అభినందించిన చిన్నోడు

శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సెలబ్రేషన్స్‌కు మహేశ్ హాజరై సందడి చేశారు. వెంకటేశ్‌తో పాటు చిత్రబృందాన్ని అభినందించారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఖేల్‌రత్న పురస్కారాలు అందుకుంటున్న మను భాకర్, ప్రవీణ్ కుమార్, హర్మన్‌ప్రీత్ సింగ్, గుకేశ్

కనుల పండుగ.. క్రీడా అవార్డుల వేడుక

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘనంగా సత్కరించారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా అవార్డుల వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ షూటర్ మను భాకర్, వరల్డ్ చెస్ చాంపియన్ గుకేశ్‌లతో పాటు హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్స్ విజేత ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. వీరికి సర్టిఫికెట్, మెడల్‌తో పాటు తలా రూ.25 లక్షల రివార్డు దక్కుతుంది. అలాగే 32 మంది అథ్లెట్లు అర్జున అవార్డును అందుకోగా, ఐదుగురు ద్రోణాచార్య స్వీకరించారు. తెలంగాణకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జివాంజితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ జ్యోతి యర్రాజిలకు అర్జున దక్కింది. దీప్తి అవార్డును స్వీకరించగా, జ్యోతి శిక్షణ నిమిత్తం దక్షిణాఫ్రికాలో ఉండడంతో వేడుకకు హాజరుకాలేకపోయింది. ఈ పురస్కారంతో పాటు రూ.15 లక్షల రివార్డు వీళ్లకు దక్కనుంది.



భావోద్వేగ సన్నివేశం..

అర్జున అవార్డు కోసం దశాబ్దాలుగా ఆయన పోరాటానికి ఫలితం దక్కింది. పారాలింపిక్స్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించిన 80 ఏళ్ల మురళీకాంత్ పేట్కర్ చివరకు అర్జున అవార్డు (లైఫ్ టైమ్) అందుకున్నాడు. అయితే ఈ సందర్భంలో అంతటా భావోద్వేగం చోటుచేసుకుంది. 1965లో పాకిస్థాన్‌తో యుద్ధంలో పేట్కర్‌కు బుల్లెట్ గాయం తగిలి నడుం కింది భాగానికి వైకల్యం ఏర్పడింది. ఆ తర్వాత 1972 పారాలింపిక్స్ స్విమ్మింగ్‌లో అతను స్వర్ణం సాధించాడు. ఆహూతుల హర్షధ్వానాల మధ్య అతను చేతి కర్రల సహాయంతో అవార్డును స్వీకరించేందుకు రాగా, రాష్ట్రపతి ముందుకు వచ్చి పేట్కర్‌ను సత్కరించడం అందరినీ ఆకట్టుకుంది.

షూటర్ ముకేష్‌కు రజతం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): మొహాలీలో జరిగిన అఖిల భారత విశ్వవిద్యాలయాల షూటింగ్ చాంపియన్‌షిప్‌లో గుంటూరు షూటర్ ముకేష్ రజతంతో మెరిశాడు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ముకేష్ రెండో స్థానంలో నిలిచాడు.

చెస్ పోటీలు ప్రారంభం

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలో జాతీయస్థాయి పాఠశాల చెస్ చాంపియన్‌షిప్ శుక్రవారం ఘనంగా మొదలైంది. టోర్నీని స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఈనెల 21 వరకు ఈ పోటీలు జరుగుతాయి.

చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా ఎంపిక నేడే

ముంబై: చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం భారత జట్టును శనివారం ప్రకటించనున్నారు. 15 మందితో కూడిన ఈ ప్రాథమిక జట్టులో సెలెక్షన్ కమిటీ బుమ్రాపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఆసీస్‌తో చివరి టెస్టులో తను గాయపడిన విషయం తెలిసిందే. అలాగే, ఈనెల 22 నుంచి ఇంగ్లండ్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు కూడా జట్టును ప్రకటించనున్నారు.

స్టార్లు సాఫీగా..



సబలెంకా

- ప్రీక్వార్టర్స్‌లో జొకో, అల్కారజ్, సబలెంకా, గాఫ్
- ఏడో సీడ్ పెగులాకు షాక్
- ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో స్టార్ ఆటగాళ్లు అంచనాలను అందుకొంటూ ముందంజ వేస్తున్నారు. పురుషుల్లో 11వ టైటిల్‌పై కన్నేసిన దిగ్గజం నొవాక్ జొకోవిచ్, నాలుగు గ్రాండ్‌స్లామ్‌ల విజేత కార్లోస్ అల్కారజ్, రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరేవ్ ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌లో అడుగుపెట్టారు. మహిళల విభాగంలో డిఫెండింగ్ చాంప్ అర్యానా సబలెంకా, మూడో సీడ్ కొకొ గాఫ్ నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. అయితే మెల్‌బోర్న్ పార్క్‌లో రెండుసార్లు విజేతగా నిలిచిన నవోమి ఒసాకా గాయంతో మూడో రౌండ్ నుంచి అర్ధంతరంగా వైదొలగింది. ఏడో సీడ్ జెస్సికా పెగులాకు అన్‌సీడెడ్ సెర్బియా క్రీడాకారిణి ఓల్గా డానిలోవిచ్ షాకిచ్చింది. గత ఏడాది సెమీఫైనలిస్ట్ గాఫ్ 6-4, 6-2తో 2021 యూఎస్ ఓపెన్ రన్నరప్ లెలా ఫెర్నాండెజ్‌ని చిత్తు చేసింది. టాప్ సీడ్ సబలెంకా కూడా 7-6 (5), 6-4తో క్లారా టాసన్‌పై గెలిచింది. ఇతర మూడో రౌండ్ మ్యాచ్‌లలో 11వ సీడ్ పౌలా బడోసా 6-4, 4-6, 6-3తో 17వ సీడ్ కోస్ట్యుక్‌ని, 14వ సీడ్ ఆండ్రీవా 6-2, 1-6, 6-2తో 23వ సీడ్ ఫ్రెచ్‌ని, 27వ సీడ్ పల్యుచెన్కోవా 6-1, 6-2తో సీగ్మండ్‌ని ఓడించి ప్రీక్వార్టర్స్‌కు చేరారు. 23 ఏళ్ల ఓల్గా డానిలోవిచ్ 7-6 (3), 6-1తో ఏడో సీడ్, యూఎస్ ఓపెన్ రన్నరప్ పెగులాపై సంచలన విజయం సాధించింది. 12వ సీడ్ ష్నీడెర్‌కు 7-6 (4), 6-7 (7), 7-5తో 18వ సీడ్ వెకిక్ షాకిచ్చింది. మరోవైపు నవోమి ఒసాకా 6-7 (7)తో టోక్యో ఒలింపిక్స్ చాంపియన్ బెలిండా బెన్సిక్‌తో తొలి సెట్‌ను కోల్పోయిన దశలో పొత్తి కడుపు నొప్పితో మ్యాచ్ నుంచి నిష్క్రమించింది. పురుషుల మూడో రౌండ్‌లో ఏడో సీడ్ జొకోవిచ్ 6-1, 6-4, 6-4తో టోమస్ మకాక్‌పై వరుస సెట్లలో విజయం సాధించాడు. అయితే రెండో సెట్‌లో జొకో శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బందిపడ్డాడు. ఆపై చికిత్స తీసుకొని మ్యాచ్‌ను కొనసాగించాడు. రెండో సీడ్ జ్వెరేవ్ 6-3, 6-4, 6-4తో ఫెర్న్‌లీపై, మూడో సీడ్ అల్కారజ్ 6-2, 6-4, 6-7 (7), 6-2తో బోర్గెస్‌పై, 12వ సీడ్ టామీ పాల్ 7-6 (0), 6-2, 6-0తో కార్బలెస్‌పై విజయంతో నాలుగో రౌండ్‌కు చేరారు.

మిక్స్‌డ్‌లో బోపన్న జోడీ బోణీ

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత వెటరన్ రోహన్ బోపన్న మిక్స్‌డ్‌లో బోణీ చేశాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో బోపన్న/షుయ్ జాంగ్ (చైనా) ద్వయం 6-4, 6-4తో డోడిగ్/క్రిస్టియానాపై నెగ్గి రెండోరౌండ్ చేరింది.

అమ్మాయిలూ.. అదరగొట్టాలి

- డిఫెండింగ్ చాంపియన్‌గా భారత్
- తొలి రోజే ఆరు మ్యాచ్‌లు
- రేపు విండీస్‌తో యువ భారత్ పోరు



నేటి నుంచి అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్

ఉదయం 8 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

కౌలాలంపూర్: భారత కొత్తతరం మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా నిరూపించుకోవాలనుకుంటున్నారు. శనివారం నుంచి మలేసియాలో అండర్-19 టీ20 వరల్డ్‌కప్ ఆరంభం కాబోతోంది. 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి మెగా టోర్నీలో షఫాలీ వర్మ నేతృత్వంలోని భారత జట్టు విజేతగా నిలిచింది. ఈసారి నికీ ప్రసాద్ కెప్టెన్సీలో టీమ్ చెలరేగి రెండో టీ20 వరల్డ్ కప్‌ను సైతం ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటుండగా, వీటిని నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్ నుంచి టాప్-3 జట్లు సూపర్ సిక్స్ దశకు వెళతాయి. ఆ తర్వాత రెండు సూపర్ సిక్స్ గ్రూపుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్‌లో తలపడతాయి. ఫిబ్రవరి 2న ఫైనల్ జరుగుతుంది. ఇక భారత జట్టు గ్రూప్ 'ఏ'లో ఉండగా శ్రీలంక, వెస్టిండీస్, మలేసియా ఇతర జట్లు. ఆదివారం విండీస్‌తో జరిగే పోరుతో భారత్ తమ టైటిల్ వేట ఆరంభిస్తుంది. అయితే శనివారం జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్‌ల్లో ఆసీస్-స్కాట్లాండ్, ఇంగ్లండ్-ఐర్లాండ్, సమోవా-నైజీరియా, బంగ్లాదేశ్-నేపాల్, పాకిస్థాన్-యూఎస్‌ఏ, న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి.

భారత్ షెడ్యూల్

జనవరి 19	వెస్టిండీస్‌తో
జనవరి 21	మలేసియాతో
జనవరి 23	శ్రీలంకతో

మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 12 గం. నుంచి

త్రిష మరోసారి..



గత నెలలో జరిగిన అండర్-19 ఆసియాకప్‌లో హైదరాబాదీ జి.త్రిష విశేషంగా రాణించింది. దీంతో ఆమె వరుసగా రెండోసారి ఈ మెగా టోర్నీలో చోటు దక్కించుకుంది. టాపార్డర్‌లో త్రిష దూకుడు జట్టుకు ఉపయోగపడగలదు. అలాగే స్పిన్ విభాగంలో పరుణిక సిసోడియా, సోనమ్ యాదవ్, ఆయుషి శుక్లా కీలకం కానున్నారు. జట్టులో మరో ఇద్దరు తెలుగమ్మాయిలు కేసరి ధ్రుతి, షబ్నమ్‌లకు కూడా చోటు దక్కడం విశేషం.

భారత మహిళల జట్టు: నికీ ప్రసాద్ (కెప్టెన్), సానికా చాల్కే, త్రిష, కమలిని, భవిక, ఈశ్వరి, మిథిల, జోషితా, సోనమ్ యాదవ్, పరుణిక, కేసరి ధ్రుతి, ఆయుషి, ఆనందిత, షబ్నమ్, వైష్ణవి.

సింధుకు చుక్కెదురు

- సెమీస్‌కు సాత్విక్ జోడీ
- ఇండియా ఓపెన్



న్యూఢిల్లీ: సొంతగడ్డపై టైటిల్‌తో సత్తా చాటాలనుకున్న స్టార్ షట్లర్ పీవీ సింధుకు చుక్కెదురైంది. ఇండియా ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్లోనే వెనుదిరిగింది. కాగా, పురుషుల డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి టోర్నీలో భారత్ ఆశలను సజీవంగా ఉంచింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో మాజీ చాంపియన్ సింధు 9-21, 21-19, 17-21తో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గ్రెగోరియా మరిస్కా (ఇండోనేసియా) చేతిలో పరాజయం పాలైంది. 2017లో ఇండియా ఓపెన్ టైటిల్ నెగ్గిన సింధు.. ఆ మరుసటి ఏడాది రన్నరప్‌గా నిలిచింది. కాగా, పురుషుల సింగిల్స్ బరిలో మిగిలిన ఏకైక ఆటగాడు కిరణ్ జార్జ్ 13-21, 19-21తో చైనా షట్లర్ వెంగ్ హాంగ్‌యాంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ ద్వయం 21-10, 21-17తో కొరియా జోడీ కాంగ్ మిన్ హ్యూక్/హో జిన్‌ను చిత్తుచేసి సెమీస్ చేరింది. ఫైనల్ బెర్త్ కోసం మలేసియా జంట గో జె ఫె/ఇజుద్దీన్ కాన్‌తో సాత్విక్ ద్వయం తలపడనుంది.



సీఎం చంద్రబాబును కలిసిన హంపి

అమరావతి (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ సాధించిన తెలుగు గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా హంపిని చంద్రబాబు అభినందించారు. తెలుగు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన హంపి.. భవిష్యత్‌లో మరిన్ని టైటిళ్లు గెలవాలని సీఎం ఆకాంక్షించారు. హంపి వెంట ఆమె కుటుంబసభ్యులు కూడా ఉన్నారు.

విజయ్ హజారే టోర్నీ ఫైనల్ నేడు | కర్ణాటక X విదర్భ | మ. 1.30 నుంచి

'ఆటో' పెట్టుబడుల కేంద్రంగా భారత్

నాలుగేళ్లలో వాహన రంగంలోకి రూ.3.09 లక్షల కోట్ల ఎఫ్‌డీఐ

ఏడాదిలో 2.5 కోట్ల వాహనాల విక్రయం.. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని



న్యూఢిల్లీ: మొబిలిటీ రంగం భవిష్యత్తు భారత్‌దేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో గత ఏడాది రికార్డు స్థాయిలో రెండున్నర కోట్ల వాహనాలు అమ్ముడుపోయాయని, అనేక దేశాల జనాభా కన్నా మన దేశంలో కార్ల అమ్మకాలు అధికమని చెప్పారు. కేవలం నాలుగేళ్ల కాలంలో మొబిలిటీ రంగంలోకి 3,600 కోట్ల డాలర్ల (రూ.3.09 లక్షల కోట్లు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) వచ్చాయని చెప్పారు. ఐదు రోజుల పాటు జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ప్రదర్శనను ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. మొబిలిటీ (ఆటోమొబైల్) రంగంలో తన భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలనుకునే ప్రతి ఇన్వెస్టర్‌కు భారత్ అద్భుతమైన గమ్యమన్నారు. ఆటోమోటివ్ పరిశ్రమకు ఇన్నోవేషన్, టెక్నాలజీలే చోదకమని పేర్కొంటూ "ప్రపంచం కోసం దేశంలో తయారుచేయండి" అనే మంత్రంతో ముందడుగేసే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పూర్తి మద్దతు, ప్రోత్సాహం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. "మేక్ ఇన్ ఇండియా" మంత్రం ఆటోమొబైల్ రంగం వృద్ధికి ఎంతో దోహదపడిందని చెప్పారు. పీఎల్ఐ పథకాలు ఈ ప్రచారానికి కొత్త ఉత్తేజం కల్పించడంతో పాటు రూ.2.25 లక్షల కోట్ల విక్రయాలు, 1.5 లక్షల ప్రత్యక్ష ఉపాధి అవకాశాలకు బాట వేశాయని తెలిపారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థ, మూడో పెద్ద ప్రయాణికుల వాహన మార్కెట్‌గా ఉందన్నారు. అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా, పెరుగుతున్న మధ్యతరగతి జీవులు, వేగవంతమైన నగరీకరణ, ఆధునిక మౌలిక వసతుల అభివృద్ధి, అందుబాటులోకి వస్తున్న అఫర్డబుల్ వాహనాలు మొబిలిటీ మార్కెట్‌కు బలమని ఆయన అన్నారు.

వేగంగా విస్తరిస్తున్న ఈవీ మార్కెట్

దేశంలో విద్యుత్ వాహనాల (ఈవీ) మార్కెట్ వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని చెప్పారు. గత దశాబ్ది కాలంలో ఈవీ విక్రయాలు 640 రెట్లు పెరిగాయన్నారు. 10ఏళ్ల క్రితం ఏడాదికి 2,600 ఈవీలు అమ్ముడుపోగా గత ఏడాది ఆ సంఖ్య 16.8 లక్షలకు చేరిందన్నారు. ఈ దశాబ్ది చివరి నాటికి ఈ సంఖ్య 8 రెట్లు పెరగవచ్చని అంచనా వేశారు.

రతన్ టాటా, ఒసాము సుజుకీలకు నివాళి

ఆటోమొబైల్ దిగ్గజాలైన రతన్ టాటా, ఒసాము సుజుకీలను ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భారత ఆటోమొబైల్ వృద్ధికి, మధ్య తరగతి ప్రజల కలల సాకారానికి వారిద్దరి సేవలు చిరస్మరణీయమన్నారు. మొత్తం భారత మొబిలిటీ రంగానికి వారిద్దరి వారసత్వం ఎల్లప్పుడూ స్ఫూర్తిని అందిస్తుందని నివాళి ఘటించారు.

మెర్సిడెస్ బెంజ్ రెండు కొత్త కార్లు



మెర్సిడెస్ బెంజ్ సరికొత్త బ్యాటరీ విద్యుత్ కారు (బీఈవీ) ఈక్యూఎస్ మేబాక్ ఎస్‌యూవీ 680 "నైట్ సిరీస్"ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధర రూ.2.63 కోట్లు. దీనితో పాటు మెర్సిడెస్ మేబాక్ జీఎల్ఎస్ 600 నైట్ సిరీస్ కారు కూడా విడుదల చేసింది. ఈ కారు ఎక్స్‌షోరూమ్ ధర రూ.3.71 కోట్లు. ఇవి కాకుండా కొత్తగా డెవలప్ చేసిన కాన్సెప్ట్ సీఎల్ఏ కారును ఆవిష్కరించింది.



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ సైబర్‌స్టర్

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ రెండు కొత్త ఈవీ మోడళ్లను ఆవిష్కరించింది. ఇందులో ఎంజీ సైబర్‌స్టర్ కారు దేశంలోని తొలి ఆల్ ఎలక్ట్రిక్ రోడ్‌స్టర్ కారు. రెండోది ఎంజీ ఎం9. ఇది మూడు వరుసలున్న తొలి విద్యుత్ లిమోసిన్ కారు. ఈ రెండు కార్లను ఈ ఏడాదే మార్కెట్లో విడుదల చేస్తారు. ఈ కార్లతో తాము యాక్సెసిబుల్ లగ్జరీ విభాగంలోకి ప్రవేశించినట్టు కంపెనీ ప్రకటించింది.

బీఎండబ్ల్యూ ఇండియా ఈవీ



జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల దిగ్గజం బీఎండబ్ల్యూ పూర్తిగా స్థానికంగా తయారు చేసిన బీఎండబ్ల్యూ ఎక్స్ 1 లాంగ్ వీల్ బేస్ ఈవీని విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధర రూ.49 లక్షలు. దీన్ని చెన్నై ప్లాంట్‌లో ఉత్పత్తి చేశారు. బీఎండబ్ల్యూ నుంచి పూర్తిగా దేశీయంగా తయారైన తొలి ఈవీ ఇది.



పోర్షే కొత్త విద్యుత్ ఎస్‌యూవీ

జర్మనీకి చెందిన లగ్జరీ స్పోర్ట్స్ కార్ల కంపెనీ పోర్షే సరికొత్త విద్యుత్ ఎస్‌యూవీ మకాన్, సరికొత్త హంగులతో తీర్చిదిద్దిన స్పోర్ట్ సెలూన్ టైకాన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. మకాన్ బీఈవీ మూడు మోడళ్లలో అందుబాటులో ఉంటుంది. ధర రూ.1.22 కోట్ల నుంచి రూ.1.69 కోట్ల మధ్యన ఉంటుంది. కొత్త హంగులతో విడుదల చేసిన టైకాన్ ధర రూ.1.89 కోట్ల నుంచి రూ.2.53 కోట్ల మధ్యన ఉంటుంది.

సుజుకీ తొలి విద్యుత్ స్కూటర్



సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తొలి విద్యుత్ స్కూటర్ ఈ-యాక్సెస్‌ను, మరో రెండు కొత్త మోడళ్లను విడుదల చేసింది. ఈ యాక్సెస్ 3.07 కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఒకసారి చార్జింగ్ చేస్తే 95 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇతర మోడళ్లలో జిక్సర్ ఎస్ఎఫ్ ఫ్లెక్స్ ఫ్యుయెల్ బైక్, పూర్తిగా కొత్తగా తయారుచేసిన యాక్సెస్ 125 సీసీ స్కూటర్ ఉన్నాయి.



హీరో మోటోకార్ప్

టూవీలర్ దిగ్గజం హీరో మోటోకార్ప్ నాలుగు కొత్త వాహనాలను ప్రదర్శించింది. ఎక్స్‌ట్రీమ్ 250 ఆర్ ద్వారా 250 సీసీ వాహనాల విభాగంలోకి తొలిసారిగా ప్రవేశించింది. అలాగే ఎక్స్‌పల్స్ 210 బైక్, జూమ్ 125, జూమ్ 160 స్కూటర్లు కూడా ప్రదర్శించిన వాహనాల్లో ఉన్నాయి. ఈ వాహనాలన్నింటి బుకింగ్స్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయి. మార్చి నుంచి వాహనాల డెలివరీ ప్రారంభిస్తారు.

బిజినెస్

విప్రో లాభంలో 24 శాతం వృద్ధి

క్యూ3లో రూ.3,354 కోట్లుగా నమోదు

ఒక్కో షేరుకు రూ.6 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) విప్రో ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 24.4 శాతం వృద్ధితో రూ.3,354 కోట్లకు చేరుకుంది. సమీక్షా కాలానికి కంపెనీ ఆదాయం కేవలం 0.5 శాతం పెరిగి రూ.22,319 కోట్లుగా నమోదైంది. ఈ మార్చితో ముగియనున్న నాలుగో త్రైమాసికం(క్యూ4)లో ఐటీ సేవల ద్వారా సమకూరే ఆదాయం 260.2-265.5 కోట్ల డాలర్ల స్థాయిలో ఉండవచ్చని విప్రో అంచనా వేసింది. క్యూ3తో పోలిస్తే క్యూ4లో ఐటీ సేవల ఆదాయ వృద్ధి మైనస్ 1 శాతం నుంచి ఒక శాతం శ్రేణిలో ఉండవచ్చని అంచనా. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను వాటాదారులకు ఒక్కో షేరు కు రూ.6 మధ్యంతర డివిడెండ్ చెల్లించనుంది.

12,000 నియామకాలు

వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ప్రాంగణ నియామకాల (క్యాంపస్ హైరింగ్) ద్వారా 10,000-12,000 మంది ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకోనున్నట్లు విప్రో వెల్లడించింది. కాగా డిసెంబరు త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య 1,157 తగ్గి 2,32,732కు పరిమితమైంది.

కస్టమర్లకు కాల్ చేసేందుకు '1600XX' సిరీస్‌నే ఉపయోగించండి

బ్యాంకులను కోరిన ఆర్‌బీఐ

ముంబై: బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న ఆర్థిక మోసాలను నిరోధించేందుకు ఆర్‌బీఐ మరో నిర్ణయం తీసుకుంది. వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌ల ద్వారా జరుగుతున్న ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు లావాదేవీల విషయమై ఖాతాదారులకు కాల్ చేసేందుకు '1600XX' సిరీస్ నంబర్లను మాత్రమే ఉపయోగించాలని బ్యాంకులను ఆర్‌బీఐ కోరింది. అలాగే, ప్రచార అవసరాల కోసం '140XX' సిరీస్ నంబర్లను మాత్రమే వినియోగించాలని నిర్దేశించింది. అంతేకాదు, బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలు తమ కస్టమర్ల డేటాబేస్‌ను పర్యవేక్షించడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేస్తుండాలని సూచించింది. మార్చి31 నాటికి ఈ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టం చేసింది.

అకౌంట్లు, లాకర్లకు నామినీలుండాల్సిందే: మరణించిన ఖాతాదారు కుటుంబ సభ్యులు లేదా సంబంధీకులకు క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు అన్ని ఖాతాలు, లాకర్లకు నామినీ వివరాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్త పడాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. ప్రస్తుత, కొత్త డిపాజిట్ అకౌంట్లు, సేఫ్ లాకర్లకు నామినీలను నిర్ధారించాలని కోరింది.

మారుతి ఈ-విటారా



దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకీ తొలి బ్యాటరీ విద్యుత్ కారు ఈ-విటారాను ఆవిష్కరించింది. ఈ కారు 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఒకసారి చార్జింగ్ చేస్తే 500 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. దీన్ని భారత్‌లోనే ఉత్పత్తి చేసి 100 దేశాలకు ఎగుమతి చేయనున్నట్టు ప్రకటించింది. ఈ మోడల్‌కు భారత్‌ను ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డైరెక్టర్, ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ తెలిపారు.

మూడు రోజుల ర్యాలీకి బ్రేక్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లో మూడు రోజుల వరుస ర్యాలీకి తెరపడింది. ఐటీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ షేర్లలో అమ్మకాల కారణంగా ప్రామాణిక సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గరిష్ఠ స్థాయి ముడిచమురు ధరలు సైతం ట్రేడింగ్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి. సెన్సెక్స్ ఒక దశలో 780 పాయింట్ల మేర పతనమైనప్పటికీ, మళ్లీ కాస్త కోలుకుంది. చివరికి సూచీ 423.49 పాయింట్ల నష్టంతో 76,619.33 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 108.60 పాయింట్లు కోల్పోయి 23,203.20 వద్ద క్లోజైంది.

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	112	విజయవాడ	131
వరంగల్	112	గుంటూరు	130
కరీంనగర్	112	ఒంగోలు	130
మహబూబ్‌నగర్	112	చిత్తూరు	104
కర్నూలు	112	నెల్లూరు	109
విశాఖపట్నం	127	అనంతపురం	109
గోదావరి	131		

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

18వ తేదీ

హైదరాబాద్	475	విజయవాడ	500
వరంగల్	477	గోదావరి	495
చిత్తూరు	503	విశాఖపట్నం	500
		డజను గుడ్లు రూ. 72	

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	81,270 ▲	74,500 ▲	1,04,000 ▲
విజయవాడ	81,820 ▲	77,000 ▲	93,500 ▲
విశాఖపట్నం	79,290 ▲	72,680 ▲	91,760 ▼
రాజమండ్రి	84,270 ▲	74,500 ▲	91,700 ▲
ప్రొద్దుటూరు	80,350 ▲	74,400 ▲	93,500 ▼
ముంబై	79,239 ▲	72,583 ▲	90,820 ▼

Printed and published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at " Aamoda Press ", Etcherla Village, , Etcherla Mandal, Srikakulam Dist., A.P.,Pin 532410., Tel. No. 08942-281993, Tele./Fax : 08942-281996, Editor : **N.Rahul Kumar**, RNI No. APTEL/2004/11741, **Managing Director : Vemuri Radha Krishna**, Founder: **K.L.N.Prasad**.